## కుటుంబ సర్వే నిర్వహణకు ఇండ్ల జాబితా తయారు చేయాలి



16లో.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా





# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 6 , నవంబర్ 2024 16 పేజీలు


# నేటి నుంచి కులగణన సర్వే




**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త:** కులగణనను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం. నేటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన సర్వే ప్రారంభం కానున్న తరుణంలో సర్వం సిద్దం చేశారు. ఈ క్రమంలోనే బీసీ జనాభా గణాంకాల సేకరణకు ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు సూచన మేరకు ప్రభుత్వం ఉత్తర్వుల విడుదల చేసింది. బీసీ కులగణనకు డేడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ భూసాని వెంకటేశ్వర్ రావును నియమించారు. నెలరోజుల్లో కమిటీ రిపోర్టు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలను శాస్త్రీయమైన పద్ధతిలో తేల్చాలని హైకోర్టు సూచించింది. దీని కోసం 2 వారాల్లో డెడికేటెడ్ కమిషన్‌ను నియమించాలని అక్టోబర్ 30న ఆదేశించింది.

హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం వారం రోజుల్లోనే ఈ కమిషన్ ను నియమించింది. డిసెంబర్ 9లోగా బీసీ కులగణన పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది. బీసీ వర్గాల్లోని కులాలు, వాటి ఉపకులాల లెక్క తేల్చబోతున్నారు. వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతుల వివరాలను సైతం సేకరించనున్నారు. మొత్తం 60 రోజుల్లో ప్రక్రియ పూర్తి కానున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. కులగణనకు అవసరమైన ప్రొఫార్మాను బీసీ కమిషన్ ఇప్పటికే తయారు చేసింది. దాదాపు 54 నుంచి 64 ప్రశ్నలతో ప్రశ్నావళిని సిద్ధం చేసినట్టు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే దశలో బీసీ గణన చేపట్టి పూర్తి వివరాలను సేకరించనున్నారు అధికారులు. ఈప్రక్రియ త్వరగా పూర్తి చేస్తామంటున్నారు. ఇందుకు దాదాపు 80 వేల మంది ఎన్యుమరేటర్లు, 10 వేల మంది సూపర్ వైజర్లు అవసరమవుతారని అంచనా వేస్తున్నారు.

2 లో..



## మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం

- ఓరుగల్లు ప్రజల చిరకాల వాంఛ ఎయిర్ పోర్టు కల సాకారం కానుందన్న మంత్రులు
- ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసే దిశగా సీఎంతో చర్చిస్తాం
- అత్యుత్తమ నగరంగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించిన మంత్రులు
- జిడబ్ల్యుఎంసి మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రత్యేక అధికారి నియమించాలని ఎంఎయుడి ముఖ్య కార్యదర్శికి ఆదేశాలు
- రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ

9 లో..




## సరళ స్కానింగ్ సెంటరుకి నోటీసులు..

- సరళ స్కానింగ్ సెంటరులో లోపాలను గుర్తించిన వైద్య ఆరోగ్యశాఖ బృందం....
- ఏజెన్సీ ప్రాంతంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన స్కానింగ్ సెంటర్లు,ల్యాబుల గుట్టు వీడేనా...?
- గత వైద్యాధికారి కనుసన్నలలోనే ప్రైవేటు స్కానింగ్ సెంటర్లకు,ల్యాబులకు కొమ్ములు మొలిచాయి అంటున్న ప్రజల ప్రశ్నకు సమాధానం ఉందా...?

2 లో..

# సరళ స్కానింగ్ సెంటరుకి నోటీసులు...





**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త:**
పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో ప్రైవేటు ల్యాబులు,స్కానింగ్ సెంటర్లు ఇష్టారాజ్యంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన వైనం పై గత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాస్త చనువుగా ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిర్దేశించిన ఫీజులకంటే అధికంగా వసూళ్లు చేస్తూ, అనుభవం లేని టెక్నీషియన్లతో నిర్వహణ, వైద్యుడి సిఫార్సు లేకుండానే పరీక్షలు రోగులను నిలువు దోపిడీ చేస్తున్న నిర్వాహకులతో దోస్తీ కట్టారని ప్రజలు అంటున్నారు.వారి అండతో ప్రైవేటు ల్యాబులు, స్కానింగ్ సెంటర్లు ఆస్పత్రులు ఉన్నదే దోచుకునేందుకు అన్నచందంగా తయారైందని జిల్లా వ్యాప్తంగా అనేక మంది రోగులు ప్రైవేటు వైద్యం కాటుకు కాసులు ఖర్చుపెట్టి ఇల్లు గుల్ల చేసుకున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. కొంచెం ఆరోగ్యం బాగోలేక ఆస్పత్రులకు వెళ్తే చాలు జేబుకు చిల్లుపడుతోంది. అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేటు టెస్టింగ్ ల్యాబులు,స్కానింగ్ సెంటర్లు రెచ్చిపోతున్నాయి. కొన్నిచోట్ల వైద్యుల సూచనలు లేకుండానే స్కానింగ్లు,టెస్టులు చేసేస్తున్నారు.ఇతర పరీక్షలకు సైతం అదే పరిస్థితి ఉంటోంది. ఇంత దోపిడీ జరుగుతున్నా గత వైద్యఆరోగ్యశాఖ అధికారులు మాత్రం ఏమీ పట్టించుకోవడం లేదనే విమర్శలు బహిరంగంగా వినిపించాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలోనే సరళ స్కానింగ్ సెంటరులో లోపాలను గుర్తించి నోటీసులు జారీ చేయడం ములుగు జిల్లాలో సంచలనమైంది.జిల్లా కేంద్రంలో ఉన్న స్కానింగ్ సెంటర్లోనే లోపాలు ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నోటీసులు ఇచ్చారంటే, మండల కేంద్రాలలో,మేజర్ గ్రామపంచాయతీలలో ఉన్న స్కానింగ్ సెంటర్లు,రక్త పరీక్ష కేంద్రాల నిర్వహణ ఇంకెంత దారుణంగా ఉందో ఈ సంఘటన ఉదాహరణగా నిలుస్తుంది. ములుగు జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నూతనంగా విధులలో చేరిన డాక్టర్ గోపాలరావు ఆదేశానుసారము ఈరోజు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ జిల్లా మాత శిశు సంరక్షణ,పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ ల బృందం గర్భధారణ, పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం 1994 ప్రకారం ములుగు లోని సరళ స్కానింగ్ సెంటరును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సరళ స్కానింగ్ సెంటరులోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, ఫైర్ సర్టిఫికెట్, ధరల పట్టిక,డాక్టర్ల వివరాలు డిస్ప్లే చేయవలసిన లోపాలను గుర్తించారు.నిబంధనలకు పాటించకుండా వ్యాపారం చేస్తున్న సరళ స్కానింగ్ సెంటర్ యాజమాన్యానికి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, మాత శిశు సంరక్షణ, పోషకాహార జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్,డెమో సంపత్,ఏమో దుర్గారావు పాల్గొన్నారు.

**ప్రైవేటు ల్యాబులు,స్కానింగ్ సెంటర్ల దోపిడి అరికట్టాలి...**

**కొర్స.నరసింహమూర్తి, ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు.**

ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా సరే ములుగు జిల్లాలో ప్రైవేటు ల్యాబులు,స్కానింగ్ సెంటర్ల దోపిడీ మాత్రం ఆగడం లేదు.ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఈ దోపిడీ ఏజెన్సీ ప్రాంతంలో యదేచ్ఛగా సాగుతోంది. అవసరాన్ని బట్టి ధరలను పెంచేసి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. కొన్నిచోట్ల స్కానింగ్ చేశాక ఫలితాలను అనలైజ్ చేయాల్సిన రేడియాలజిస్ట్ లేకుండానే రిపోర్టులు సిద్ధం చేసి రోగులకు అందిస్తున్నారని ఆరోపణలో ఉన్నాయి. స్కానింగ్ సెంటర్లు,ల్యాబులలో ధరల పట్టికలను ప్రదర్శించకుండా రిఫరల్ డాక్టర్లకు కమిషన్లు ఇచ్చి అందినంత దోచేస్తున్నారని సమాచారం ఉంది. ఇటీవల కాలంలో స్థానిక సీహెచ్సీలో పనిచేసే కొంతమంది ల్యాబ్ టెక్నీషియన్లు కాసులకు కక్కుర్తి పడి బయట ప్రైవేటు ల్యాబు నిర్వాహకులతో కుమ్మక్కై ఆస్పత్రికి వచ్చేవారిని ప్రైవేటు ల్యాబ్లకు పంపి వారి నుంచి కమీషన్లు లాగేస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి.కొన్నిచోట్ల ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యం తాము చెప్పిన ల్యాబ్లోనే మీరు వైద్యపరీక్షలు చేయించుకోవాలి లేదంటే డాక్టర్ ఒప్పుకోరని రోగులకు చెప్పడంతో చేసేదిలేక ప్రైవేటు ల్యాబులకు వెళ్లి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ములుగు జిల్లాకు కొత్తగా వచ్చిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ వ్యవహారంపై దృష్టి సారించడం అభినందనీయం.



# వైద్య విభాగం ద్వారా రోగులకు సమర్థవంతమైన సేవలు అందాలి

**ఖమ్మం, నవంబర్ 5, ప్రభాతవార్త:**
ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య విభాగం ద్వారా రోగులకు సమర్థవంతమైన సేవలు అందాలని, ఆ దిశగా జిల్లాలో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 26 పి.హెచ్.సి. లు, 4 అర్బన్ పి.హెచ్.సి. లలో అందుబాటులో ఉన్న మందుల వివరాలతో బోర్డులను రేపటి వరకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో వైద్య శాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ జిల్లా యంత్రాంగం చేపట్టిందని, ఎక్కడ చిన్న పొరపాటు, తప్పు జరిగినా కఠినంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ సంబంధించి జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ చేసి రిజిస్ట్రేషన్, రెన్యువల్స్, అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించి, నవంబర్ చివరి నాటికి నివేదిక సమర్పించాలని అన్నారు. పి.సి.పి.ఎన్.డి.టి క్రింద స్కానింగ్ సెంటర్ల తనిఖీలు వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు.ప్రతి పి.హెచ్.సి. లో బయో మెట్రిక్ అటెండెన్స్ ద్వారా వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు చేయాలని, పి.హెచ్.సి. వారీగా సిబ్బంది హాజరు వివరాలను సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఫీల్డ్ స్థాయిలో వెళ్ళే సిబ్బంది లైవ్ లోకేషన్ తీసుకోవాలని అన్నారు. టీబీ కేసుల గుర్తింపు, వారికి అవసరమైన చికిత్స అందించడం, మొదలగు కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ చేయించి వారికి టీకాలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని అన్నారు.

ఫస్ట్ టైం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ తక్కువగా ఉన్న పి.హెచ్.సి. కేంద్రాల పరిధి పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనీమియా కేసులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మొదటి కాన్పు జరిగే మహిళలను సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహించాలని, వారిచే సబ్ సెంటర్ల పరిధిలో అవసరమైన వ్యాయామం, యోగా చేయించాలని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో డిసెంబర్ నుంచి మార్చి వరకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. పిల్లలకు సంబంధించి కనీస వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పాఠశాలల్లో పిల్లలకు కనీస వైద్య పరీక్ష నిర్వహించాలని, సమస్యాత్మకంగా ఉన్న పిల్లలకు వైద్యుల ఆధ్వర్యంలో జనరల్ ఆస్పత్రిలో అవసరమైన పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా టిబి అధికారి డా. వి. సుబ్బారావు, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సైదులు, వైద్య ఆరోగ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కులగణన సర్వే

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే సిబ్బందికి హైదరాబాద్లో మాస్టర్ ట్రైనింగ్ పూర్తి అయ్యింది. ఈ శిక్షణ తీసుకున్న వారంతా జిల్లాల్లో ఇతర సిబ్బందికి అవగాహన కల్పిస్తారు. కులగణన పూర్తి చేసి..ఆ వివరాలను కంప్యూటర్లో పొందపరుస్తారు. ఏ రోజు వివరాలను ఆ రోజే ఆన్లైన్లో నమోదు చేస్తారు. జిల్లాల కలెక్టర్లు బాధ్యతలను పర్యవేక్షిస్తారు. మొత్తం వివరాలను బీసీ కమిషన్ పరిశీలించి.. వాటిని క్రోడీకరించి స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్లను సూచిస్తూ ప్రభుత్వానికి రిపోర్టును సమర్పించనుంది.

# మ్యాథమేటిక్స్లో సత్తాచాటిన న్యూఇరా విద్యార్థులు

## రాష్ట్ర స్థాయిలో బహుమతులు కైవసం



**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 5, ప్రభాతవార్త:**
అబాకస్ మ్యాథమేటిక్స్లో రాష్ట్ర స్థాయిలో సత్తాచాటిన న్యూఇరా విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర 8వ యుసిఎమ్ఎఎస్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్2024 హైదరాబాద్లోని హరియాన్ భవన్లో నిర్వహించారు.వివిధ పాఠశాలల నుండి వెయ్యికి పైగా విద్యార్థులు పాల్గొనగా న్యూఇరా పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న తుపాకుల అర్జున్ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలవగా, తుపాకుల ఆరాధ్య నాల్గొవ స్థానాన్ని దక్కించుకున్నారు. స్నేహిత కన్సోలేషన్ సాధించి ప్రతిభ కనబరచారు. పాఠశాల చైర్మన్ ఐవి రమణారావు విద్యార్థినీ,విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అబాకస్ అనేది హోలిస్టిక్బ్రెయిన్ డెవలప్మెంట్ సిస్టమ్గా గుర్తించబడిందని, అబాకస్ అనేది లెక్కింపు సాధనం కంటే ఎక్కువ అని ఇది మెదడును మెరుగుపర్చడమే కాకుండా పిల్లలకు అద్భుతమైన మానసిక గణిత సామర్థ్యాలను ప్రదర్శించేలా చేస్తుదని పరిశోధనలో తెలింది అని తెలిపారు. బహుమతులు పొందిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

# సిఎంఆర్ఎఫ్ బిల్లులు ఇస్తామని చెప్పి మోసం చేశారు

**ఖమ్మం, నవంబర్ 5, ప్రభాతవార్త:**
ఖమ్మంలోని శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఎంఆర్ఎఫ్ బిల్లులు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిన శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని బాధితులు బాల నాగమణి, బాల నాగన్న డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్క్లబ్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండలం కామంచికల్కు చెందిన బాల నాగమణి పురుగుల మందు తాగి గత నెల 9వ తేదిన శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేయడం జరిగిందని ఆస్పత్రిలో చేరే ముందు సిఎంఆర్ఎఫ్ బిల్లులు ఇస్తామని చెప్పి ఆస్పత్రిలో అడ్మిట్ చేయించుకున్నారని 5రోజుల పాటు చికిత్సచేసి 2లక్షల యాభై వేల బిల్లు వేశారని పేషంట్ కండీషన్ సీరియస్గా ఉందని తక్షణమే హైద్రాబాద్ తరలించాలని యాజమాన్యం ఒత్తిడి తీసుకువచ్చినట్లు తెలిపారు. చికిత్స సక్రమంగా చేయకుండా కాలయాపన చేసి 2లక్షల60వేలు బిల్లు వేశారని దానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ బిల్లులు ఇవ్వమని అడిగితే ఇవ్వకుండా తమ ఆస్పత్రి బ్లాక్లిస్టులో ఉందని బిల్లులు ఇవ్వడం కుదరదని చెప్పినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై ఆస్పత్రి నిర్వహకులను ప్రశ్నించిన క్రమంలో తమపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బెదిరిస్తూ ఆస్పత్రి సిబ్బంది చేత దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. పెషెంట్ను అర్జంటుగా బయటకి తీసుకుపోవాలని లేకపోతే బయటకు గెంటివేయడం జరుగుతుందని మీరు దిక్కున్నచోట చెప్పుకోమంటూ తమపై తమ బంధువులపై దౌర్జన్యానికి దిగారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యం ఆస్పత్రి నిర్వాహకుల నిర్లక్ష్య ఫలితంగా పెషెంట్ అపస్మారక స్థితిలోకి వెళ్లిందని హైద్రాబాద్ తరలించి అక్కడ మెరుగైన వైద్యాన్ని పొందామని వారు తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల దౌర్జన్యానికి పాల్పడుతూ బ్లాక్లిస్టులో ఉన్న ఆస్పత్రి అంశాన్ని పెషెంట్ బంధువులకు తెలుపకుండా అడ్మిట్ అయి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో సిఎంఆర్ఎఫ్ బిల్లులు ఇవ్వకుండా మోసం చేశారని అటువంటి ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రెస్మీట్ అనంతరం బాధితులు డియంఅండ్హెచ్వో డాక్టర్ మాలతిబాయికి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ చార్ట్ ప్రకారమే విధులు నిర్వర్తించాలి

**-బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు**

*నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*



ఆశా వర్కర్లకు ఉన్న జాబ్ చార్ట్ ప్రకారమే విధులు నిర్వర్తిస్తామని పారితోషకం లేని పనులు చేయమని సబ్ సెంటర్ డ్యూటీలు తమ పరిధి కాదని కోరుతూ మంగళవారం భాంజీపేట ప్రైమరీ హెల్త్ సెంటర్(పిహెచ్‌సి) మెడికల్ ఆఫీసర్‌కి తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(బిఆర్‌టియు) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, ఆశల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలవాల లలిత మాట్లాడుతూ హెల్త్ ఆఫ్ డైరెక్టర్ అండ్ కమిషనర్ కార్యాలయం నుండి 10-9-2024న ఆశాలు చేయాల్సిన పనులను జాబ్ చార్ట్ ద్వారా సర్క్యులర్ జారీ చేశారని అట్టి మెమోను అందరు మెడికల్ ఆఫీసర్లు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఇప్పటికే కొన్ని సబ్ సెంటర్లలో ఆశాలకు సబ్ సెంటర్ డ్యూటీ చేయాలని ఏఎన్ఎంలె ఒత్తిడి తీసుకొస్తున్నారని అన్నారు. ఏఎంసి టార్గెట్ పేరుతో ఆశలను వేధించడం సరికాదని అన్నారు. ఈ నెల 11న జిల్లాలో ఉన్న ఆశా వర్కర్ల సమస్యలు గుర్తించి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇస్తున్నట్లు వారు తెలిపారు, త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఆశల సమస్య మీద కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షామ, రమ, మంజుల, శ్రీలత, సరిత, అనిత, సునీత, రజిత పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ సభ్యురాలు కచ్చితంగా మహిళా సభ్యత్వం చేయించుకోవాలి

*నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*



మహిళా కాంగ్రెస్ సభ్యురాలు కచ్చితంగా మహిళా సభ్యత్వం చేయించుకోవాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు నర్సంపేట మొదటి స్థానంలో ఉన్నందుకు గాను మహిళలను బలోపేతం చేసి ఇక ముందంజలో ఉండాలని వారందరి సమక్షంలో వారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ వారిని ప్రోత్సహించి మహిళా కాంగ్రెస్ సభ్యురాలు కచ్చితంగా మహిళా సభ్యత్వం చేయించుకోవాలని జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అన్నారు. జిల్లా కమిటీ బ్లాక్ కమిటీ మండల కమిటీ, సిటీ కమిటీ పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పైపులు..తండావాసుల ఇబ్బందులు

*చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*

అంతర్గత రహదారులకు ఉన్నటువంటి పైపులు దెబ్బతినడంతో తండావాసులు ఇబ్బంది పడుతున్న దుస్థితి మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ శివారు చంద్రుతండాలో నెలకొంది. తండాలోని వాడవాడన గతంలో వర్షపు నీరు వెళ్లేందుకు పైపులు ఏర్పాటు చేశారన్నారు. క్రమేనా మట్టింతా కొట్టుకుపోయి పైపులు తేలాయన్నారు. అంతేగాక అట్టి పైపులు దెబ్బతిని అస్తవ్యస్తంగా మారాయన్నారు. అలాగే తండాలోని అంతర్గత రోడ్లు సైతం సరిగా లేవన్నారు.

**-ఇబ్బంది పడుతున్న తండావాసులు....:** కాగా పైపులైన్ దెబ్బతిని అంతర్గత రోడ్లు సరిగ్గా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తండావాసులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా వాహనాలు బయటికి వెళ్లాలంటే నానా తంటాలు పడుతున్నామన్నారు. రాత్రి పూట పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. పైపులు దెబ్బతిని రోజులు గడుస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కాని ప్రజాప్రతినిధులు కాని స్పందించి పైపుల వద్ద నివారణ చర్యలు చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.



## నర్సంపేటలో పేకాట రాయుళ్ల అరెస్టు

*నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*

పట్టణంలోని శాంతినగర్‌లో మనిముద్దల సంపత్ ఇంట్లో కొంత మంది వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న సమాచారం మేరకు సిఐ రమణమూర్తి, ఎస్ఐ రవికుమార్‌లు సిబ్బందితో తనిఖీలు నిర్వహించి వారిని అరెస్టు చేశారు. పేకాట ఆడుతూ అరెస్టు అయిన వారిలో కార్జాల శ్రీనివాస్, మనిముద్దల సంపత్, వేల్పుల వీరభద్రస్వామి, బొంత రాజులను అరెస్టు చేసి వారి వద్ద 2850 రూపాయల నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలు, పేకాట, గంజాయి లాంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి

*భూపాలపల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త భూపాలపల్లి*

పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు జవహర్ నగర్ కాలనీలోని మాలోతు రవి ఇంటి ఆవరణలో మంగళవారం రైడ్ చేయగా అక్కడ ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడినారు . వారి వద్ద 22 వేల 110 రూపాయలు నగదు అలాగే పేక ముక్కలు లభించగా అట్టి వాటిని స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు సిఐ నరేష్ కుమార్ తెలిపారు. అదేవిధంగా పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

## చెన్నారావుపేటలో నాగులచవితి వేడుకలు

*చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*



నాగులచవితి వేడుకలు చెన్నారావుపేటలో మంగళవారం సాంప్రదాయబద్ధంగా జరిగాయి. ఈ వేడుకను పురస్కరించుకొని స్థానిక సిద్దేశ్వరాలయంలో మహిళలు, భక్తులు పూజలు నిర్వహించారు. అక్కడ ఉన్నటువంటి పుట్టలో పాలు పోసి పండ్లు పలహారాలు ఉంచారు. అలాగే కార్తిక మాసం వేళ ఆలయం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణి

*చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*



మండలంలోని పాతముగ్గుంపురం గ్రామంలో మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం బియ్యం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన మాదాసి కొమురమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ ననుమాస కర్ణాకర్, నాయకులు పోలెపల్లి భిక్షపతి, బండారి సత్యం, రంజిత్, మాదాసి రమేష్, ఎస్.కే.బోస్, మైదం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ ఎస్సీ అధ్యక్షులుగా నాగెల్లి ఎల్లయ్య

*నల్లబెల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త*





నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నాగెల్లి ఎల్లయ్య, గౌరవ అధ్యక్షులుగా కనకం సాల్మన్‌లను మంగళవారం ఎన్నుకున్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆదేశానుసారం మండల ఎస్సీ సెల్ చైర్మన్ కొండి అశోక్ అధ్యక్షతన ఈ ఎన్నిక చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను మొదలుకొని భవిష్యత్ కాంగ్రెస్ పార్టీ కోసం, దళితుల అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**-కలుషితమైన నీరు త్రాగవద్దు**

**-దోమలు రాకుండా దోమతెరలు వాడాలి**

*దుగ్గొండి, నవంబర్ 5, ప్రభాతవార్త*



ఈ శీతాకాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సీజనల్ వ్యాధులపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారిన పడవద్దన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడలన్నారు. మన ఇంటి చుట్టూ గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించాలన్నారు. చిన్నపిల్లలకు టీకాలు వేయించేవిధంగా చేయాలన్నారు. పుట్టిన వెంటనే చిన్నపిల్లలకు ముర్రిపాలు త్రాగించాలన్నారు. ముర్రిపాలు త్రాగించి పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెంపొందిస్తుందన్నారు. కాగా తల్లిపాలు దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ భరత్ కుమార్, వనమాల, దుర్గారాణి, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పిహెచ్‌ఎన్ మనోజ, సూపర్వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు మంజుల, ఏఎన్ఎంలు బుజ్జమ్మ, సరస్వతి, విజయలక్ష్మి, ప్రభావతి, సునీత, కోమల, ఆశాలు నిర్మాల, రజిత, సరళ, సునీత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శ్రీపాల్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపిద్దాం

*నల్లబెల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త*



ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పుట్టి ఎన్నో చారిత్రాత్మక జీవోలను సాధించిన పీఆర్‌టియు టీఎస్ అధికార అభ్యర్థి పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డిని గెలిపించుకుందామని పిఆర్‌టియు నాయకులు అన్నారు. ఉపాధ్యాయ లోకానికి పీఆర్సీ ఫలాలను అందివ్వడం కోసం తన రాష్ట్ర అధ్యక్ష పదవికి మాత్రమే కాక ఉద్యోగానికి కూడా రాజీనామా చేయడానికి సిద్ధపడిన శ్రీపాల్‌రెడ్డి అంకితభావం ఉన్న వ్యక్తి అన్నారు. శపతం చేసి మరీ ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ ఇప్పించి నూతన ప్రభుత్వంలో చర్చించి వాటి అమలు విజయవంతం చేపించిన ఘనత శ్రీపాల్‌రెడ్డి నాయకత్వంలో పీఆర్‌టియు సాధించిన ఘన విజయం కాదా అన్నారు. ఒరుగల్లు ముద్దుబిడ్డ మనందరికి నిత్యం అందుబాటులో ఉంటూ 317 జీవో బాధితులను తిరిగి తమ స్వస్థలాలకు తీసుకురావడానికి కేజీబీవీ, ఎహెచ్ఎస్ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించుటకు సీపీఎస్ మహమ్మారిని అంతమొందించి పాత పెన్షన్ సాధనకు పీఆర్సీ పెండింగ్, డీఏల సాధనకి ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు చేసి గెలిపించాలన్నారు.

## కళాకారుడు నల్లబెల్లి మేఘుంకు సన్మానం

*నల్లబెల్లి, నవంబర్ 5, ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమకారుల సదస్సు హన్మకొండ మడికొండలో కళాకారుడు నల్లబెల్లి మండల ముద్దుబిడ్డ ముచ్చింపుల గ్రామ నివాసి నల్లబెల్లి మేఘుంను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చీమ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు బొట్ల పవన్‌లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు ఉండొద్దు

## జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 5 (ప్రభాతవార్త):**

వానకాలం ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి జిల్లా పౌరసరఫరాల సంస్థ మరియు శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, వ్యవసాయ, సహకార, డిఆర్డిఏ, తూనికలు కొలతలు రవాణా,మార్కెటింగ్ శాఖ అధికారులు రైస్ మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ మాట్లాడుతూ... ఈ వానకాల సీజన్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో డబ్బులు చెల్లించాలని ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తుందన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలుకు తీసుకుంటున్న చర్యలను కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్ లను, వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దనిఅధికారులకు సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని, ఏదైనా లోటుపాట్లు ఉంటే సరి చేసుకోవాలని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.



పాటిల్ మాట్లాడుతూ... ధాన్యం కొనుగోళ్ల ను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2,95,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా తో 165 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అవసరాన్ని బట్టి అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ఏ,బి గ్రేడ్ రకాలుగా విభజించి మద్దతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ ధాన్యం 2320, బి గ్రేడ్ రకం 2300 రూపాయలుగా మద్దతు నిర్ణయించినట్లు చెప్పారు. ఎవరు ఎటువంటి ఒత్తిడికి తెచ్చినా నాణ్యతలేని ధాన్యం కొనుగోలు చేయవద్దని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు. ప్రతిరోజు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓ పి ఎం ఎస్ లో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన గ్రీన్ కాలిపర్స్, టార్పాలిన్, తేమయంత్రాలు, వేయింగ్ యంత్రాలు, గన్ని బ్యాగులు తదితర సామాగ్రి అన్ని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు పాటిస్తూ రైతులకు సమాచారం అందించాలన్నారు. క్రాప్ట్ బుకింగ్ ప్రకారం సన్న ఒడ్లు వేసిన రైతుల వివరాలు అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో



సన్న ఒడ్లు, దొడ్డు వడ్లకు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలన్నారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లో తాలు కట్ చేయడానికి వీలు లేదని నాణ్యతను కొనుగోలు కేంద్రాల వద్దే పరిశీలించి పంపాలని సూచించారు. అనంతరం 2024 వానాకాలం సీజన్ ధాన్యం మద్దతు ధరకు సంబంధించిన గోడపత్రికను జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాద్ బాబు,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, జిసిసి అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులే

## మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపు

## ఘనంగా ఉత్సాహపురితంగా జరిగిన సిపిఎం రఘునాథపాలెం మండల 4వ మహాసభ

**రఘునాథపాలెం, నవంబర్ 5, (ప్రభాతవార్త):**

పేద ప్రజల కోసం నిరంతరం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది సిపిఎం కమ్యూనిస్టులే అని మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక పువ్వాడ ఉదయ్‌కుమార్ నగర్ గ్రామ పంచాయితీలో సిపిఎం రఘునాథపాలెం మండల4వ మహాసభ మండల నాయకులు షేక్ రహీం, మంగా, కుమార్‌ల అధ్యక్షతన ఘనంగా ఉత్సాహపూరితంగా జరిగింది. మహాసభకు మండల వ్యాప్తంగా ఎంపికైన సిపిఎం శ్రేణులు హాజరయ్యారు. మహాసభ ప్రారంభానికి ముందు పువ్వాడ నగర్‌లో సిపిఎం పతకాన్ని సీనియర్




నాయకులు షేక్ జానిమియా ఎగురవేసి స్తుపాన్ని ఆవిష్కరించారు. ఈ మహాసభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నోచుకోవడంలేదని వారు ఆరోపిం చారు. హామీల అమలుకు పార్టీ శ్రేణులు పోరాటాలకు సిద్ధం కావాలని పేద ప్రజల కోసం నిరంతరం ప్రజాసమస్యలపై నిరంతరం పోరాడేది సిపిఎం, కమ్యూనిస్టులే అన్ని మహాసభలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వస్తుందని పోరాటాలకు పార్టీ శ్రేణులు సిద్దంకావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి యస్.నవీన్‌రెడ్డి, గత మూడు సంవత్సరాల కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టాడు. అనంతరం సిపిఎంరాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలో పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడిందని భవిష్యత్‌లో మండలంలో సిపిఎం బలోపేతానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వ రరావు, వై.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు నండిపాటి మనోహర్, నవీన్‌రెడ్డి, ప్రజాకవి దేవేంద్ర, ఎర్ర శ్రీనివా సరావు,దొంగల తిరుపతి రావు, తుమ్మ విష్ణువర్ద న్, పిన్నిటి రమ్య, జబ్బర్, ఎస్‌కెవి ఏమీరా, డివైఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి సదానందం, అధ్యక్షులు నామ లక్ష్మీనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్, బండారు యాకయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు కూచిపూడి నరేష్, గ్రామ కార్యదర్శి కొమ్ము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండాలి

**మరిపెడ,నవంబర్5,(ప్రభాతవార్త):**



గ్రామాలతో పాటు గిరిజన తండాల్లో ఆశా వర్కర్లు, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలని మరిపెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో దేశంలోని ప్రతి గ్రామానికి శిక్షణ పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తను అందించడం జరిగిందన్నారు. ఆశ తన అక్షరబద్ధమైన పాత్రలను నిర్వహించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు, విశ్వాసాన్ని పొందేందుకు శిక్షణా ఎపిసోడ్‌ల శ్రేణిని పొందాల్సి ఉంటుందన్నారు. ఆరోగ్య సేవలు పొందడం కష్టంగా ఉన్న జనాభాలోని అణగారిన వర్గాలకు ముఖ్యంగా మహిళలకు, పిల్లలకు ఆరోగ్య సంబంధిత డిమాండ్ల కోసం ఆశ మొదటి పోర్ట్‌కాల్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, సిరి, సాయిశ్రీ, అఖిల, యూసీ, ఉపేంద్ర, సతీష్, కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మీకుమారి, మాధవి, ఏఎన్ఎంలు, ఆశా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇప్పిస్తాం

**దుగ్గొండి, నవంబర్ 5, (ప్రభాతవార్త**



ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇప్పిస్తామని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర సంఘం మాజీ అధ్యక్షులు పేరీ వెంకట్ రెడ్డి అన్నారు.మండలంలోని తిమ్మంపేట, మహమ్మదాపురం, మల్లంపల్లి, దుగ్గొండి, లక్ష్మీపురం, నాచనపల్లి, తొగర్రాయి ఉన్నత పాఠశాలలో మంగళవారం పిఆర్‌టియు టిఎస్ అధికారిక ఎమ్మెల్సీ అభ్యర్థి రాష్ట్ర సంఘం అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని అన్నారు.ఉపాధ్యాయులకు నెలనెల పదోన్నతులు ఇప్పిస్తామని అన్నారు.ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు ఇప్పించే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఉపాధ్యాయులకు అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో మెరుగైన వైద్య చికిత్సలు అందేవిధంగా ఆరోగ్య కార్డులు ఇప్పిస్తామన్నారు.పాత పెన్షన్ వర్తించేలా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షులు ఎంఏ అజీజ్, ప్రధాన కార్యదర్శి పోలోజు భిక్షపతి, పరుపాటి సుధాకర్ రెడ్డి, రఘు, సుశీల, మహేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లను సెంట్రల్ టీం పరిశీలన

**దుగ్గొండి, నవంబర్ 5, (ప్రభాతవార్త**



స్వచ్ఛ భారత్ మిషన్ కింద మంజూరైన నిధులతో నిర్మాణం చేపట్టిన మరుగుదొడ్లను రికార్డులను సెంట్రల్ టీం పరిశీలించారు. మండలంలోని పొనకల్లు,చలపర్తి గ్రామంలో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్, కిషన్‌సింగ్ మాట్లాడుతూ గ్రామంలో 2017 నుండి 2024 మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఎలా నిర్మాణం చేపట్టారు లబ్దిదారుల వినియోగం గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎంత మంది లబ్దిదారులు నిర్మాణం చేపట్టుకున్నారు ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించారు.నాణ్యత నిర్మాణ పనులు లోపించకుండా నిర్మాణం చేపట్టుకున్నారా వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ టీం నెంబర్ సుభాష్ సింగ్, ఎంపీడీవో డాక్టర్ అరుంధతి, ఎంపీవో శ్రీధర్ గౌడ్, జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఈసీ రాజు, ఏపీవో శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శులు కవిత, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## మంచి అకాడమిక్ వాతావరణం సృష్టిద్దాం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 5 (ప్రభాతవార్త) :

మంచి అకాడమిక్ వాతావరణం సృష్టిద్దాం అని కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో హిస్టరీ, టూరిజం మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాకతీయ జర్నల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ 18వ వాల్యూం, 1వ ఇష్యును విడుదల చేశారు. విభాగం నిర్వహిస్తున్న జర్నల్‌ను అభినందించారు. యుజీసీ కేర్ లిస్టెడ్‌జర్నల్‌లో ఉండటం వలన అధ్యాపకులకు, పరిశోధకులకు, విద్యార్థులకు చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. మరిన్ని అకాడమిక్ ఆక్టివిటీస్ జరగాలని అభినందించారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డితోపాటు సోషల్ సైన్స్ విభాగాల డీన్ ఆచార్య టి.మనోహర్, విభాగాధిపతి డాక్టర్



చిలువేరు రాజ్‌కుమార్, విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.విజయబాబు, డా.ఎం.బ్రహ్మయ్య, డా.కెవీఎస్.నరేందర్, డా.ఎంకె.సుమంత్, డా.కె.నాగేశ్వర్‌రావు, డా.ఎ.కుమారస్వామి, డా.బి.శ్రీధర్ పాల్గొన్నారు

## ఏబీవీపీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 5 (ప్రభాతవార్త) :

ఏబీవీపీ కేయూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పరిపాలన భవనం ఎదుట జోనల్ రీసెర్చ్ స్కాలర్‌ల కాంక్లేవ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యులు మాచర్ల రాంబాబు మాట్లాడుతూ రీసెర్చ్ స్కాలర్స్ కాన్క్లేవ్ 2024 అనే అద్భుతమైన కార్యక్రమాన్ని ఈనెల 8, 9తేదీలలో జెఎన్‌టీయు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నాయని, ఈ రెండురోజుల ఈవెంట్ రీసెర్చ్ ఫర్ ఎ రేడియంట్ భారత్ అనే థీమ్‌తో కొనసాగుతుందన్నారు. తెలంగాణ, ఇతర ప్రాంతాల విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఆహ్వాని స్తున్నామన్నారు. కార్యక్రమంలో యుజీసీ చైర్మన్, ఎస్‌హెచ్ఎఆర్ డైరెక్టర్, వివిధ రంగాల ప్రముఖులుపాలు పంచుకోనున్నారని, ఇది పరిశోధక



విద్యార్థులు గొప్ప అవకాశం కావున సద్వినియోగ పరుచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఇన్‌చార్జి నిమ్మల రాజేష్, రాష్ట్ర నాయకులు అంబాల కిరణ్, చల్ల సతీష్, గట్టు ప్రశాంత్, వంశీ, సాయి, మహేష్, శ్రీకాంత్, రాజేందర్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించి యూనివర్శిటీకి పేరు తీసుకురావాలి

### క్రీడల్లో రాణించి యూనివర్శిటీకి పేరు తీసుకురావాలి

### -కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ వెంకయ్య

ప్రభాతవార్త-సుబేదారి:

సౌత్ జోన్ యూనివర్శిటీ లాన్ టెన్నిస్ పోటీల్లో రాణించి కాకతీయ యూనివర్శిటీకి పేరుతీసుకురావాలని కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రెటరీ వై వెంకయ్య అన్నారు.మంగళవారం కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో అంతర్ కళాశాల కళాశాలల లాన్ టెన్నిస్ సెలక్షన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వై వెంకయ్య మాట్లాడుతూ కాకతీయ యూనివర్శిటీ ఔత్సాహిక క్రీడాకారులు ప్రోత్సహిస్తుందని తెలిపారు.కాకతీయ యూనివర్శిటీ ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు కిట్స్ కళాశాల అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూయూనివర్శిటీ నుంచి పలువురు క్రీడాకారులు జాతీయ సౌత్ జోన్ ఆల్ ఇండియా యూనివర్శిటీ పోటీల్లో రాణించారని తెలిపారు.ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని గుర్తు చేశారు.కిట్స్ కళాశాల స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ లాన్ టెన్నిస్ పోటీలకు అద్భుత



స్పందన ఉందని తెలిపారు.కాకతీయ యూనివర్శిటీ పరిధిలోని వివిధ కళాశాలల పురుషుల,మహిళల విభాగంలో నుంచి దాదాపు 50మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు.ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేసి సౌత్ జోన్ పోటీలకు పంపుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అబ్జర్వర్లు వెంకటస్వామి, అఫ్జల్, కిషన్, పవన్, ఫిజికల్ డైరెక్టర్లు ప్రభాకర్ గౌడ్, కుమార్, శ్రీధర్, పెరుమాండ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల అభివృద్ధి తదితర అంశాలపై మంత్రుల సమావేశం

ప్రభాతవార్త-సుబేదారి:

ఎంసిఆర్ హెచ్ఆర్‌డిలో వరంగల్,హన్మకొండ జిల్లా అభివృద్ధి వరంగల్ ఒఆర్ఆర్, ఐఆర్ఆర్‌లకు సంబంధించి భూసేకరణ తదితర అంశాలపై మంత్రులు కొండా సరేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమావేశం.సీఎం ప్రధాన సలహాదారులు వేం నరేందర్, సీఎం సెక్రటరీ అజిత్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, పలువురు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఆర్ అండ్ బి మరియు ఎంయుడి ఉన్నతాధికారులు, వరంగల్,హన్మకొండ జిల్లాల కలెక్టర్లు, పలువురు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేసిన ఆర్టీసీ జేఏసీ నాయకులు

బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 05:



ఆర్టీసీ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లా కలెక్టరేట్, వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రాలను అందజేసి తక్షణమే తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలిందిగా ఆర్టీసీ వరంగల్ రీజినల్ జేఏసీ నాయకులు కలెక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ రీజియన్ జేఏసీ నాయకులు ఎం.శ్రీనివాస్, సీహెచ్ యాకస్వామి,, జీఎస్ పాణి, పులి సదానందం, విసి కుమార్, టి.శ్రీనివాస్. పి.రవిందర్, ఎ.మురళి, పి.రమేష్, పి.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




## బదిలీపై వెళ్తున్న హెడ్‌కానిస్టేబుల్‌కు ఘనసన్మానం



బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 05:

వరంగల్-2 డిపో నుండి జనగామ డిపోకు బదిలీపై వెళ్తున్న ఆర్టీసీ హెడ్‌కానిస్టేబుల్ బి.ప్రభాకర్‌ను వరంగల్-2 డిపో మేనేజర్‌తో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ప్రభాకర్ 25 ఆగష్టు 2020 నుండి వరంగల్-2 డిపోలో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 1989లో మొట్టమొదటి ఆర్టీసీ కానిస్టేబుల్‌గా రిక్రూట్మెంట్ అయ్యారు. మొట్టమొదట మంచిర్యాల డిపోలో తరువాత కరీంనగర్ వర్క్‌షాప్‌లో, అలాగే వరంగల్-2 డిపోలో, నర్సంపేట డిపో, హనుమకొండ డిపో, పరకాల డిపోలలో విధులు నిర్వహించారు. పరకాల డిపో నుండి హెడ్‌కానిస్టేబుల్‌గా ప్రమోషన్ పొంది ఖమ్మం డిపోకు బదిలీ అయ్యారు. ఆ తదనంతరం 25 ఆగష్టు 2020న వరంగల్-2 డిపోకు తిరిగి వచ్చారు. మంగళవారం వరకు వరంగల్ -2 డిపోలో విధులు నిర్వహించి జనగామ డిపోకు బదిలీ అయ్యారు. ఆయన బదిలీని జీర్ణించుకోలేని సెక్యూరిటీ సిబ్బంది కంటతడి పెట్టారు. తిరిగి త్వరలో ప్రమోషన్‌పై వరంగల్-2 డిపోకు రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి సెక్యూరిటీ సిబ్బందితో పాటు, వరంగల్-2 డిపో మేనేజర్ జ్యోత్స్న, ఎంఎఫ్ అమల, అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్న, డీఎం ఆఫీస్ సూపరింటెండెంట్ సురేష్, డీఎం ఆఫీస్ స్టాఫ్, ఏడీసీలు, సెక్యూరిటీ వింగ్ హెడ్ బాసాని రవి, జి.కుమారస్వామి, మహేందర్, ప్రశాంత్, వాణి తదితరులు పాల్గొన్నారు.


## కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేసిన ఆర్టీసీ జేఏసీ నాయకులు

బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 05:

ఆర్టీసీ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లా కలెక్టరేట్, వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రాలను అందజేసి తక్షణమే తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలిందిగా ఆర్టీసీ వరంగల్ రీజినల్ జేఏసీ నాయకులు కలెక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ రీజియన్ జేఏసీ నాయకులు ఎం.శ్రీనివాస్, సీహెచ్ యాకస్వామి,, జీఎస్ పాణి, పులి సదానందం, విసి కుమార్, టి.శ్రీనివాస్. పి.రవిందర్, ఎ.మురళి, పి.రమేష్, పి.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.


## ఆదర్శ పాఠశాలలో ప్రత్యేక తరగతులు

కేసముద్రం, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని కల్వల గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక తరగతులను మంగళవారం నుండి ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ నవీన్ తెలిపారు. విద్యాసంస్థల్లోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతున్నదని, ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 5.15 గంటల వరకు తరగతులు ఉంటాయని తెలిపారు. వచ్చే మార్చి మాసం వరకు ఈ ప్రత్యేక తరగతుల నిర్వహణ కొనసాగుతుందన్నారు. ఈ సమయంలో విద్యార్థులకు స్నాక్స్ ఇచ్చేందుకు దాతలు ఎవరైనా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

# హరీష్ రావు మాటలు నమ్మి సర్పంచ్‌లు మోసపోవద్దు

### సర్పంచులకు మంత్రి సీతక్క అండగా ఉంది
### కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి

**ములుగు, నవంబర్ 5, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాటలు నమ్మి సర్పంచులు మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి అన్నారు. రాష్ట్ర మంతివర్యులు డా. సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూచిన మేరకు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి ఆధ్వర్యంలో ములుగులో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సర్పంచులకు కనీసం జీతాలు కూడా ఇవ్వలేని అసమర్థ పాలన చేసిందని, అప్పుడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఎంతో మంది అప్పుల పాలయ్యారని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో సర్పంచులు విపరీతంగా నష్టపోయారని, వారు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు ఎందుకు రోడ్ల మీదికి రాలేదని ఆయన ప్రశ్నించారు. నష్టపోయిన సర్పంచులకు మంత్రి సీతక్క అండగా ఉంటుందని, హరీష్



రావు మాటలు నమ్మవద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి ముషినిపల్లి కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ. చాంద్ పాషా, నాయకులు కంబాల రవి, నూనేటి శ్యాం, ఓరుగంటి అనిల్, సయ్యద్ షకీల్ అహ్మద్, ఇమ్మడి రాజు, నల్లెల భరత్ కుమార్, మట్టెవాడ తిరుపతి, అర్షం రఘు, బోడ సతీష్, బోడ రఘు, వంశీ క్రిష్ణ, సీనియర్ నాయకులు కొండం రవీందర్ రెడ్డి, ఇంచర్ల పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో నిబంధనలు పాటించని సరళ స్కానింగ్ సెంటర్

### ఆకస్మిక తనిఖీ చేసిన వైద్య బృందం
### సరళ స్కానింగ్ సెంటర్‌కు నోటీసులు

**ములుగు, నవంబర్ 5, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాను సారం మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న సరళ స్కానింగ్ సెంటర్‌ను డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. విపిన్ కుమార్ మరియు జిల్లా మాత శిశు సంరక్షణ మరియు పోషకాహార ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్రీకాంత్ ల బృందం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భస్థ పిండ ప్రక్రియ చట్టం 1994 ప్రకారం ములుగులోని స్కానింగ్ సెంటర్‌ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ తనిఖీలో బయో మెడికల్ వేస్టే మేనేజ్‌మెంట్, ఫైర్ సర్టిఫికేట్, ధరల పట్టిక మరియు డాక్టర్ల వివరాలు డిస్ప్లే చేయాల్సి ఉండగా అవేమీ లేకుండా స్కానింగ్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. స్కానింగ్ సెంటర్‌లో లోపాలు గుర్తించిన వైద్య బృందం యాజమాన్యంకు నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. విపిన్ కుమార్, మాత శిశు సంరక్షణ మరియు పోషకాహార జిల్లా ప్రోగ్రాం అధికారి డా. శ్రీకాంత్, డెమో సంపత్, ఎమో దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు సెంటర్లలో అవకతవకలు జరగకుండా చూడాలి

### రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ ఐఏఎస్ టి కృష్ణారెడ్డి

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండలంలోని 163 వ జాతీయ రహదారి గౌరారం చెరువు పరిధిలో మంగళవారం, ఖరీఫ్ 2024 25 సీజన్ కి సంబంధించిన ధాన్యం కొనుగోలు సెంటర్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ ఐఏ ఎస్ టీ. వినయ్ కృష్ణారెడ్డి చాల్వాయి గౌరారం పరిధిలో ఉన్న పి.ఎ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. సందర్శించి చల్వే గ్రామంలో ఉన్న సెంటర్లలో ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయవలసిన త్రాగు నీరు, టాయిలెట్లు, ఇతర సదుపాయాలపై, రైతుల నుండి ధాన్యం కొనుగోలు ధాన్యం డబ్బుల చెల్లింపులు మొదలైన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. దొడ్డు రకం, సన్నరకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని గన్ని బ్యాగులలో తూకం వేసే కుప్పలన్నింటిని ఆరబెట్టి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రత్యేక అధికారి వినయ్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కు సంబంధించి జిల్లా అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలులో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలను పాటించి ధాన్యం కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలుకి సంబంధించి గన్ని బస్తాలు పంపించడం, ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయడం మరియు సన్న దాన్యానికి బోనస్ చెల్లింపులు మొదలగు చర్యల గురించి పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలనిసూచించారు. అనంతరం జిల్లా కు విచ్చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టీ. వినయ్ క్రిష్ణారెడ్డి ఐఏఎస్ కు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు. వారి తో సమావేశమై ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధాన్యం అన్లోడ్ సమస్యలు, హమాలీలు, లారీల సమస్యల పై కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమములో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, డి సి ఎస్ ఓ షా ఫైజుల్ హుస్సేనీ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి , డి,సి,ఓ. సర్దార్ సింగ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ తిరుపతి, చల్వాయి గ్రామ రైతులు, తేల హరిప్రసాద్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంపు

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు



**ములుగు, నవంబర్ 5, ప్రభాతవార్త :** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, బాలురు ములుగు విద్యార్థులు డైట్ మరియు కాస్మోటిక్స్ చార్జీలు 40 శాతం పెంచినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలోని అన్ని విద్యా సంస్థలకు తెలంగాణ ప్రభుత్వం డైట్ చార్జీల పెంపుదల ప్రతిపాదనల సందర్భంగా ప్రిన్సిపాల్ ఏ. ఝాన్సీరాణి, వైస్ ప్రిన్సిపాల్ మమత, కె. సంజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# నేటి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా ప్రభాత వార్త,** నేటి నుండి జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లా ప్రజలందరూ పాల్గొని సరియైన సమాచారం అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఇట్టి సర్వే మొత్తం 2 దశలలో నిర్వహించడం జరుగుతుందని, మొదటి దశ ఈ నెల 6 న ఇంటింటి సర్వే చేసి, కుటుంబ జాబితా షెడ్యులు ద్వారా మొత్తం కుటుంబాల జాబితాను రూపొందించడం జరుగుతుందన్నారు. రెండవ దశ సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని ,సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు. ఈ సర్వే గురించి విస్తృత ప్రచారం చేయడం జరిగిందని, ప్రజాప్రతినిధులు కూడా ఈ సర్వే నందు భాగస్వాములు అవుతారన్నారు. ఈ సర్వేలో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యులై ఖచ్చితమైన సమాచారం అందించాల్సిందిగా కలెక్టర్ ఆ ప్రకటన లో కోరారు

# గ్రంథాలయాల నిర్వహణ సక్రమంగా జరుగాలి

### సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్



**ములుగు, నవంబర్ 5, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని గ్రంథాలయాలను సమర్ధవంతంగా నిర్వహించాలని అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. జిల్లా గ్రంథాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా గ్రంథాలయానికి కావలసిన సదుపాయాలు, పుస్తకాలు కావాల్సిన అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో ప్రతి రోజు ఎంతమంది వస్తున్నారు. రెగ్యులర్‌గా వచ్చే వాళ్ల ఎంతమంది వారికి కావాల్సిన పుస్తకాల వివరాలు తెలుసుకున్నారు. గ్రంథాలయాల్లో చదువుకోవడానికి వస్తున్న వారికి ఇబ్బంది కలుగకుండా చూడాలని అన్నారు. నిరుద్యోగులకు కావాల్సిన పుస్తకాలు, మిగత అవసరాలు మంత్రి సీతక్క, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ దృష్టికి తీసుకెళతానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ అధికారులు, ఉద్యోగులు, మండల ఉద్యోగులు పాల్గొన్నారు.

# పది నెలల కాలంలోనే ప్రజలకు చుక్కలు చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### – అవగాహన అనుభవం లేని రాష్ట్ర ప్రభుత్వం
### – తెలంగాణ మాజీ తొలి సభాపతి సిరికొండ మధుసూదనాచారి

**శాయంపేట, ప్రభాతవార్త, నవంబరు 05:** కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలల కాలంలోనే ప్రజలకు చుక్కలు చూపించిందని తెలంగాణ మాజీ తొలి సభాపతి, మాజీ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శాయంపేట మాజీ సర్పంచ్ వలపదాసు చంద్రమౌళి గుండె సంబంధిత ఆపరేషన్ కాగా విషయం తెలుసుకున్న సిరికొండ మంగళవారం శాయంపేట మండలకేంద్రంలోని వారి ఇంటికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి విలేకులతో మాట్లాడుతూ తెలంగాణలో పదేళ్ల క్రితం తెలంగాణ పల్లెలు బోసిపోయి ఉండేవని, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలతో పార్కు, సీసీ రోడ్లు, ఇంటింటికి నల్లా కనెక్షన్‌లతో తాగునీరు, ఒక ట్రాక్టర్, స్మశాన వాటిక లాంటి సంక్షేమ అభివృద్ధిలో పల్లెలు దూసుకపోయేవని అన్నారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్‌లు ఎనలేని సేవలు చేశారని వారి సొంత డబ్బులతో బంగారం తాకట్టు పెట్టి, అప్పులు తెచ్చి పల్లె అభివృద్ధికి తోడ్పడ్డారని, అలాంటి సర్పంచ్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బిల్లులు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందంటే అసమర్థ కలిగిన ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎలా ఉండే పల్లెలు.. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఎలా ఉంటున్నాయో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై అవగాహన ఉన్న నాయకులతోనే తెలంగాణ అభివృద్ధి సాధిస్తుందని అది ఒక కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. కోతికి కొబ్బరికాయ దొరికితే కొరికినట్టు చెప్పిన మాటలే చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం హోదాలో ఉండి సర్పంచులకు భరోసా కల్పించాలి తప్ప భయపెట్టొద్దని వెల్లడించారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు చెప్పిన ఆరు గ్యారంటీల వాగ్దానాలు అమలు చేయాలని హెచ్చరించారు. లేనిపక్షంలో ప్రతిపక్ష హోదాలో ప్రజల పక్షాన ప్రశ్నిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుర్రం రవీందర్, నిమ్మల మహేందర్, పొడిశెట్టి గణేష్, బగ్గి రమేష్, మేరగుత్తి కరుణాకర్, అరికెల విజయ్, రాజ్ మహ్మద్, గోపి, అడప ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కొరడా...!

అనుమతులు లేకుండా చేశారని సీజ్ చేసిన తహసీల్దార్

జంపన్నవాగును సందర్శించిన ఎంఐ అధికారుల బృంధం

రోడ్ల నిర్మాణానికి ఇసుకను వాడుతున్న కాంట్రాక్టర్

ఈ విషయం చిలికి చిలికి గాలివానలా కలెక్టర్ దృష్టికి

కలెక్టర్ ఆర్డర్ వచ్చేవరకు ఇసుక ముట్టుకోవద్దని తహీసల్దార్ ఆదేశం



**తాడ్వాయి, నవంబర్ 5,ప్రభాతవార్త:** కొందరు దళారులు తమ స్వార్ధ పనుల కోసం జంపన్న వాగులోని ఇసుక నిల్వలపై కన్నేశారు. జంపన్నవాగులో రెండు రోజుల క్రితం దొంగలు పడినట్లుగా అనుమతులులేని ఇసుకను రవాణా చేసి సొంత పనులకు వాడుకునేందుకు ప్రయత్నించారు. ఊరట్టం స్థూపం వద్ద నుండి ఊరిలోకి సీసీ రోడ్డు మంజూరు కాగా, రోడ్డు నిర్మాణ పనులకు ఇసుక కావాల్సి ఉంది. అధికారులకు చెప్పకుండా అక్రమంగా ట్రాక్టర్‌లలో రవాణా చేస్తున్నారు. ఈ విషయం అంతటా తెలిసింది. ఈ ఇసుక రవాణా చేసిన విషయం తహసీల్దార్ దృష్టికి వచ్చింది. అనుమతులు లేకుండా తీశారని పరిశీలనకు వెళ్లిన ఆర్ఐ సీజ్ చేసి నివేధికను తహసీల్దార్‌కు ఇచ్చారు. ఇదిలా ఉండగా, భారీ ఎత్తున ఇసుక నిల్వాలు తరలించడం పై రెవెన్యూ అధికారులు మండి పడ్డారు. ఇదిలా ఉండగా, ఈ విషయం ఎంఐ అధికారుల దృష్టికి వెళ్లింది. ఎంఐ ఈఈ, డీఈ, ఏఈ, జంపన్నవాగును సందర్శించి ఇసుక నిల్వలను పరిశీలించారు. ఏ మేరకు తవ్వకాలు చేసింది తెలుసుకొని తహసీల్దార్ గిరిబాబు దృష్టికి తీసుకెళ్లారు. తాను కూడా ఇసుక నిల్వలను సందర్శించి పట్టుకున్నట్లు తహసీల్దార్ వారితో చెప్పారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. రోడ్డు పనులు నిలిపివేయాలని, ఇసుకను ముట్టుకున్నట్లయితే కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్ హెచ్చరించినట్లు తెలిసింది. రోడ్డు నిర్మాణాలకు ఎలాంటి భయం లేకుండా అధికార, అహంకారంతో ఇసుకను వాడటం తప్పటడుగు వేసినట్లు అయిందని సర్వత్రా విమర్శిస్తున్నారు. ఈ విషయం చిలికి, చిలికి గాలివాన వలె కలెక్టర్ దృష్టికి వచ్చింది. మంగళవారం తహసీల్దార్‌తో పాటు ఆర్ఐ, కార్యాలయ సిబ్బంది ఊరట్టం స్థూపం వద్ద కాంట్రాక్టర్ నిల్వ చేసిన ఇసుక నిల్వలను సందర్శించారు. కలెక్టర్ ఆర్డర్ వచ్చే వరకు పనులకు ఇసుకను ముట్టుకోవద్దని తహసీల్దార్ ఆదేశించినట్లు తెలిసింది. జంపన్నవాగులో ఇసుక దొంగలు పడటం పరిపాటిగా మారింది. స్థానిక నాయకులే అడ్డూ ,అదుపు లేకుండా వాగులోకి జేసిబి మిషన్లు పంపించి ట్రాక్టర్‌లలో పోసి బయటకు షాపులకు, స్థానిక పనులకు అమ్మడం జరుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా, జంపన్నవాగు చివరి భాగంలో కొత్తూరు కాజ్‌వే దగ్గర రైతుల పొలాల్లో వర్షాకాలం ఇసుక మేటలు వేశాయి. రైతుల ఆనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేశారని కొత్తూరుకు చెందిన రైతు రాముతో పాటు మరి కొందరు రైతులు ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఇసుక నిల్వాలు అక్రమంగా రవాణా చేయడం కాకుండా దృష్టి పెట్టినట్లయితే ప్రభుత్వ ఆధాయానికి గండి పడకుండా ఉంటుంది .

# ఆశ్రమ పాఠశాలల్లో గేట్ల పనులకు మోక్షం

కలెక్టర్ ఆదేశాలతో కదిలిన ఐటిడిఏ అధికారులు

తొమ్మిది పాఠశాలల్లో రెండు రోజులుగా పనులు

ఇక బాలికలకు భద్రతగా చెక్ పోస్టుల ఏర్పాటు

హర్షం వ్యక్తం చేస్తున్న హై స్కూల్ నిర్వాహకులు

ఇక నుండి విద్యార్థులు బయటకు వెళ్లాలంటే సెక్యూరిటీదే బాధ్యత



**తాడ్వాయి, నవంబర్ 5,ప్రభాతవార్త:** ఆశ్రమ పాఠశాలల్లో గేట్ల పనులకు మోక్షం కలిగింది. తొమ్మిది పాఠశాలల్లో గేట్ల ఏర్పాట్ల పనులను చేపట్టారు. రెండు సంవత్సరాల కాలంగా బిల్లులు రాక కూలీలు, మేస్త్రులు సొంత ఊర్లకు వెళ్లారు . పనులు అసంపూర్తిగానే నలిచాయి. ఈ పనులపై వార్త దిన పత్రికలో రెండు దఫాలుగా కథనాలు ప్రచురితమైయ్యాయి. ఈ విషయంపై స్పందించిన ప్రభుత్వం వారం క్రితం నిధులను మంజూరు చేసినట్లు తెలిసింది. ఐటిడిఏలోని ఆయా శాఖలకు విడుదల చేసినట్లు సమాచారం. మంత్రి సీతక్క కృషి వల్లే నిధులు వచ్చాయి. తొమ్మిది టీమ్‌ల మేస్త్రులు, కూలీలు పనులు నిలిచిన ఆశ్రమ స్కూళ్లకు వెళ్లారు. పనులను ప్రారంభించి చేస్తున్నారు. రోడ్డు మీదగల తాడ్వాయి, చిన్నబోయినపల్లి పాఠశాలలతోపాటు మిగతా పాఠశాలలో పనులు చేపట్టారు.చెక్ పోస్టుకు కావాల్సిన ఇనుప గేటు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. రెండు గదుల నిర్మాణాలు కూడా పూర్తయ్యాయి. బాలికలు బయటకు వెళ్లాల్సిన అవసరం లేదు. వంట వర్కర్లు, పాఠశాల నిర్వాహకులు ఎవ్వరైనా కానీ బయటకు వెళ్లాలన్నా కుడివైపు గది వద్ద ఉన్న సెక్యూరిటీ గార్డ్ వద్దకువెళ్లి ఆధార్ కార్డు నమోదు చేయించుకోవాలి. ఎడమవైపు గది ద్వారా బటయకు వెళ్లాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు మిషన్‌లో నమోదు కానట్లయితే వెనక్కు వెళ్లాల్సి ఉంటుంది. కొత్తగా ఏర్పాటు చేసిన ఈ చెక్ పోస్టుల ఏర్పాటుతో విద్యార్థులకు భద్రత ఉంటుంది. నిర్వాహకులకు కూడా బరువు బాధ్యతలు తగ్గినట్లయింది. గతంలో అయితే బాలికలు బయటకు వెళ్లాలంటే నిర్వాహకులు తల పట్టకునేవారు. కొందరు బాలికలు అయితే హెడ్ మాస్టర్, వార్డెన్‌లకు చెప్పకుండా వెళ్లేవారు. ఈ పద్దతి ద్వారా పాఠశాలల సిబ్బందికి ఇలాంటి అపవాదులు తప్పినట్లయింది.

# వరి కొనుగోలు సెంటర్లలో అవకతవకలు జరగకుండా చూడాలి

రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ ఐఏఎస్ టి కృష్ణారెడ్డి

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండలంలోని 163 వ జాతీయ రహదారి గౌరారం చెరువు పరిధిలో మంగళవారం,ఖరీఫ్ 2024 25 సీజన్ కి సంబంధించిన ధాన్యం కొనుగోలు సెంటర్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ ఐఏ ఎస్ టీ. వినయ్ కృష్ణారెడ్డి చాల్వాయి గౌరారం పరిధిలో ఉన్న పి.ఎ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. సందర్శించి చల్వే గ్రామంలో ఉన్న సెంటర్లలో ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయవలసిన త్రాగు నీరు, టాయిలెట్లు,ఇతర సదుపాయాలపై, రైతుల నుండి ధాన్యం కొనుగోలు ధాన్యం డబ్బుల చెల్లింపులు మొదలైన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. దొడ్డు రకం, సన్నరకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని గన్ని బ్యాగులలో తూకం వేసే కుప్పలన్నింటిని ఆరబెట్టి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రత్యేక అధికారి వినయ్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కు సంబంధించి జిల్లా అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలులో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలను పాటించి ధాన్యం కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలుకి సంబంధించి గన్ని బస్తాలు పంపించడం, ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయడం మరియు సన్న దాన్యానికి బోనస్ చెల్లింపులు మొదలగు చర్యల గురించి పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి



అవకతవకలు జరగకుండా చూడాలనిసూచించారు.అనంతరం జిల్లా కు విచ్చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమించబడిన రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టీ. వినయ్ క్రిష్ణారెడ్డి ఐఏఎస్ కు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు.వారి తో సమావేశమై ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధాన్యం అన్లోడ్ సమస్యలు, హమాలీలు, లారీల సమస్యల పై కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమములో ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, డి సి ఎస్ ఓ షా ఫైజుల్ హుస్సేనీ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి , డి,సి,ఓ. సర్దార్ సింగ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ తిరుపతి, చల్వాయి గ్రామ రైతులు, తేల హరిప్రసాద్, సాయి, తదితరులు పాల్గొన్నారు.




# ఇసుక రవాణాను అడ్డుకున్న అటవీ అధికారులు

ఆరు లారీలను అదుపులోకి తీసుకున్న అధికారులు

ఎకో సెన్సిటివ్ జోన్ ఉల్లంఘనపై కౌన్సిలింగ్





ఎఫ్ఆర్‌వో అబ్దుల్ రెహమాన్

**ఏటూర్‌నాగారం,నవంబర్ 5, ప్రభాతవార్త :** వన్య ప్రాణుల అభయారణ్య మార్గ దర్శకాల ప్రకారం ఇసుక రవాణాకు ఎలాంటి అనుమతులు లేవని, ఇసుక రవాణాకు సిద్దంగా ఉన్న ఆరు లారీలను అదుపులోకి తీసుకున్నట్లు అటవీశాఖ సౌత్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ మంగళవారం ఒక ప్ర కటనలో తెలిపారు. ఏటూర్‌నాగారం మండలంలోని మల్యాల జంపన్నవాగు ఒడ్డున కొంత ఇసుక నిల్వ ఉందని, లారీలతో రవాణాకు సిద్దంగా ఉందని విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా, పబ్లిక్ వర్క్ ప్రయోజనం కోసం కేవిఎం ప్రాజెక్టు లిమిటెడ్ ఇసుక డీకాస్టింగ్ మరియు రవాణా కోసం అనుమతులు పొందిందని ఈ ప్రాంతం ఎకొ సెన్సిటివ్ జోన్ పరిధిలోకి వస్తుందని, లారీ యజమానులకు డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి లారీలను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతం నుండి ఎలాంటి ఇసుక తవ్వకాలు, ఇసుక రవాణా చేయవద్దని కేవిఎం ప్రాజెక్టు ప్రైవేటు లిమిటెడ్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

# వరికోత యంత్రాల యజమానులతో తహసీల్దార్ భేటీ

..నిర్ధిష్ట ధరల పైన కుదిరిన ఏకభిప్రాయం..




**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం) ప్రభాత వార్త,**వరి కోత యంత్రాల ధరలు రైతులకు భారంగా ఉన్నాయని ఆదివాసీ నవ నిర్మాణ సేన అభ్యర్ధన మేరకు స్పందించిన తహసీల్దార్ లక్ష్మి రాజయ్య వరికోత యంత్రాల యజమానులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వరి కోత యజమానులతో టైర్ల మిషన్, చైన్ మిషన్ ధరల పైన సుధీర్ఘాంగా చర్చించినట్లు తహసీల్దార్ రాజయ్య మీడియాకు తెలిపారు. ప్రస్తుతం తీసుకుంటున్న ధరలు రైతులకు పెను భారంగా ఉన్న నేపథ్యంలో రైతులకు అందుబాటులో ఉండేలా ధరలు నిర్ణయించారు.టైర్ల మిషన్ కు ఎకరానికి ప్రస్తుతం తీసుకుంటున్న 2600 వందల నుండి ఎకరానికి 2200 వందలకు,చైన్ మిషన్ కు ప్రస్తుతం గంటకు మూడు వేల ఐదు వందల తీసుకుంటున్న నేపథ్యంలో దాన్ని గంటకు 3000 వేల రూపాయలు తగ్గించి నిర్ణయించినట్టు తహసీల్దార్ తెలిపారు.రైతులకు భారం కాకుండా ధరలు నిర్ణయించినట్టు తహసీల్దార్ లక్ష్మి రాజయ్య పేర్కొన్నారు . రైతులను ధరల విషయం ఇబ్బంది పెట్టొద్దు అని వరి కోత యంత్రాల యజమానులకు సూచించారు. తహసీల్దార్ తో భేటీ అయిన వారిలో తాల్లూరి కృష్ణ, మంచర్ల బిక్షపతి ఉన్నారు. చిట్టెం శాంతారావు, డర్రా దామోదర్, మునేశ్వర్ రావు లతో కూడా చరవాణి ద్వారా చర్చించి నట్టు తహసీల్దార్ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణపై ఐకేపీ, పీఏసీఎస్ నిర్వాహకులకు సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులకు క్షేత్రస్థాయిలో కొనుగోళ్ల కేంద్రాలను పర్యవేక్షించాలని ఓపీఎంఎస్ ఎంట్రీ చేయడంలో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లపై దృష్టిపెట్టినందున కొనుగోళ్ల కేంద్రాలలో సజావుగా జరిగే విధంగాచర్యలు తీసుకోవాలన్నారు. సెంటర్ ఇన్‌చార్జిలు కేంద్రాలలోనే ఉండాలని, కేంద్రానికి తెచ్చిన ధాన్యం రైతు విక్రయించేంత వరకు బాధ్యత తీసుకోవాలన్నారు. తేమశాతం రాని ధాన్యం మాయిశ్చరైజ్ వచ్చేవరకు ఆరబెట్టే



విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షాలకు తడవకుండా రక్షణ కల్పించేందుకు టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని, రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. కేంద్రానికి వచ్చిన ధాన్యం దొడ్డు, సన్న రకం తేమశాతం వివరాలను రిజిస్టర్‌లో ముందుగా వేర్వేరుగా పెట్టుకొని నమోదు చేయాలన్నారు. దొడ్డురకం, సన్నరకం ధాన్యం వేర్వేరంగా కనిపించేలా మార్కింగ్ చేసుకోవాలన్నారు. సన్నరకం ధాన్యంకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.500 బోనస్ ప్రకటించినట్లు ప్రతీ రైతుకు తెలియచేయాల న్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం తగదన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డీఎస్ వెంకన్న, డీఆర్‌డీఏ పీడీ వసంత, తహసీల్దార్లు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.



## బ్యాంక్ గ్యారెంటీతోనే మిల్లర్స్‌కు ట్యాగింగ్

**- ఉమ్మడి వరంగల్‌జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల తీరును మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి సమీక్షించారు. ఈసందర్భంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం బియ్యంగా మార్చేందుకు మిల్లర్స్‌కు ట్యాగింగ్ కొరక బ్యాంక్ గ్యారంటీపై మిల్లరన్స తోను, బ్యాంక్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమన్వయ పరిచినట్లు కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను తెలియచేశారు. 51మంది మిల్లర్లకు బ్యాంక్ గ్యారంటీ కింద ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం బియ్యంగా మార్చేందుకు అండర్ టేకింగ్ ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం బియ్యంగా మార్చి ఇచ్చేందుకు మిల్లర్స్ బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంను మిల్లర్స్‌కు ట్యాగింగ్ కొరకు గ్యారంటీ సమర్పించాల్సి ఉన్నందున దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, రాష్ట్ర మిల్లర్స్ వైస్ ప్రెసిడెంట్ వెంకట నారాయణగౌడ్, రా మిల్స్ ప్రెసిడెంట్ వెంకన్న, బాయిల్డ్ మిల్స్ ప్రెసిడెంట్ పజ్జూరి జయహరి, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ పేరుతో దళితుల మధ్య చిచ్చుపెట్టే కుట్రలను చేదించాలి

**-పిల్లి సుధాకర్**

**నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త**
దళితుల ఐక్యత కోసం ఎస్సీ ఎబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాలల మహా పాదయాత్ర ఖమ్మం జిల్లా భద్రాచలం నుండి ప్రారంభమై మంగళవారం నర్సంపేట పట్టణాఇకి చేరుకున్నారు వారికి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పెరుమల్ల రవి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్న మాల మహానాడు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగంలో పొందుపరిచిన 341 ఆర్టికల్ ఎస్సీ, ఎస్టీ ఏబీసీడీ వర్గీకరణ మాల జాతి అణిచివేతకు కారణం అవుతుందని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్మాణాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుంటి ప్రకాష్, కౌన్సిలర్, దాల రమాదేవి, న్యాయవాది మోటూరి రవి మాట్లాడుతూ దళితులను ప్రస్తుత రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నాయని దళితుల మధ్య అనైక్యతను ఏర్పరిచి రాజ్యాధికారినిక దూరం చేస్తున్నాయని పెరుగుతున్న జనాభాకు ఎస్సీ రిజర్వేషన్లను పెంచాలని, ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. డిసెంబర్ 1వ తేదిన హైదరాబాద్‌లో జరగబోయే మాల మహానాడు సభకు అధిక సంఖ్యలో ప్రజలందరు పాల్గొనాలని పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేటలోని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో ముఖ్య భాగస్వామిగా ఉన్న రిటైర్డ్ ఎంఈవో గంజి లక్ష్మినారాయణకి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు కల్పించాలి



**సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**

**బచ్చన్నపేట, నవంబరు 5 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలకేంద్రంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పి స్థానిక యువకులకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సీపీఎం బచ్నన్నపేట మండల ఏడవ మహాసభ పోచన్నపేట గ్రామంలో నిర్వహించారు. మహాసభ ప్రారంభానికి ముందుగా పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు మండల కమిటీ సభ్యులు తాడూరి వెంకటవ్వ, రావుల రవీందర్‌రెడ్డి, మిన్నలాపురం ఎల్లయ్య అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి కనకారెడ్డి హాజరై మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం దక్కన్ పీఠభూమికి అతి దగ్గరగా ఎత్తైన ప్రాంతంగా ఉందని, ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు పంటలు నష్టపోతున్నారని బచ్చన్నపేట ప్రాంతంలో రిజర్వాయర్లు ఏర్పాటు చేసి చెరువులు, కుంటలు నింపాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఈ ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను జ్యూసన మిల్లులు, కాటన్ మిల్లులు వరిపంటకు సంబంధించిన పరిశ్రమలను ఏర్పాటుచేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని క ో ం ా ం ు . మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం వల్ల పై చదువులకోసం జనగామ ఆలేరు ప్రాంతాలకు వెళ్లాలంటే వెళ్లలేక కూలీ పనులకు వెళ్లాల్సి వస్తుంద న్నారు. మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుచేయాలని కోరారు. అలాగే మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని కాగితాలలో మాత్రమే పధోన్నతిగా రాసుకున్నారు తప్ప సౌకర్యాలు లేక రాత్రి సమయాలలో డాక్టర్లు లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతూ వైద్యంకోసం ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నిరకాల సౌకర్యాలు వైద్యపరీక్షలు, ఆపరేషన్లు రాత్రి సమయాలలో డాక్టర్లను అందుబాటులో ఉంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చిన్నరాంచర్ల గ్రామ రెవెన్యూ శివారులోగల 174సర్వే నంబర్లఓ గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలకు ఇవ్వలని డిమాండ్‌చేశారు. అర్హులైన వారికి రేసన్‌కార్డులు, పెన్షన్లు, ఇళ్లస్థలాలు, రుణాలు అందించాలని కోరారు. మండలాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేయాలని సీపీఎం పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. మహాసభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల శేఖర్, మండల ఇన్‌చార్జి జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, మండల కమిటీ సభ్యులు బైరగోని బలరాంలు, బండకింది బాల్‌నారాయణ, పర్వతం నర్సింహులు, అన్నెబోయిన రాజు, తాడెం రాములు, ఎడబోయిన రవీందర్‌రెడ్డి, ఇంజ ఎల్లయ్య, సిద్దులు, జనార్దన్, నర్సింహస్వామి, కావ్య,

## విధులకు గైర్హాజరైన వైద్యులు-సబ్బంది

**- ఆగ్రహం వ్యక్తంచేసిన డీఎం అండ్‌హెచ్‌వో**

**బచ్చన్నపేట, నవంబరు 5 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలకేంద్రంలోని పీహెచ్‌సీని మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్‌రావు ఆకస్మికంగా సందర్శించి తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. రోగులకు వైద్యసేవలు ఎలా అందిస్తున్నారన్న విషయాన్ని ఆయన స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఇంత పెద్ద ఆసుపత్రిలో వైద్యులు రాత్రివేళల్లో ఉండడం లేదన్న పిర్యాదులు, ఫోన్‌లు వస్తున్నాయని అన్నారు. మూడు షిప్టులుగా డాక్టర్లు, సిబ్బంది విధులు నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వాస్పత్రిపట్ల ప్రజల్లో పూర్తి నమ్మకం కలిగేలా ఆస్పత్రిలో సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఆస్పత్రి ఆవరణను, గదులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగలపట్ల ప్రత్యేక శ్రద్ద చూపాలన్నారు. అన్నిరకాల పరీక్షలు ఖచ్చితంగా చేయాలన్నారు. రోగులపట్ల ప్రత్యేకశ్రద్ద చూపాలన్నారు. అన్నిరకాల పరీక్షలు ఖచ్చితంగా చేయాలన్నారు. ఆశ వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో డా.సుదర్శన్‌రెడ్డి, సృజన్, ప్రసన్నకృష్ణ, సిహెచ్ జంగమ్మ, అంబిక, ఫార్మాసిస్టు శ్రీనివాస్, స్టాఫ్ నర్సు శ్వేత, రోహిణి, ఏఎన్‌ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం

**ఓరుగల్లు ప్రజల చిరకాల వాంఛ ఎయిర్ పోర్టు కల సాకారం కానుందన్న మంత్రులు ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసే దిశగా సీఎంతో చర్చిస్తాంఅత్యుత్తమ నగరంగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించిన మంత్రులుజిడబ్ల్యుఎంసి మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రత్యేక అధికారి నియమించాలని ఎంఎయుడి ముఖ్య కార్యదర్శికి ఆదేశాలురాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ**





**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:** వరంగల్ జిల్లా ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలోనే సాకారం కానుందని మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ లిమిటెడ్ వరంగల్ మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు అంగీకరించినట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తో త్వరలోనే చర్చించి మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని అన్నారు. మంగళవారం మర్రిచెన్నా రెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి లు వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి పై కూలంకషంగా చర్చించారు. మామునూరు ఎయిర్ పోర్టు, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, ఇన్నర్ రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్), అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్), అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాజీపేట రోడ్ ఓవర్ బ్రిడ్జ్, భద్రకాళి దేవాలయ మాఢవీధుల పనుల పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత, కూడా పరిధి విస్తరణ, జిడబ్ల్యుఎంసి మాస్టర్ ప్లాన్ తదితర అంశాల మంత్రులు విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కె.నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, రోడ్లు , భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు సత్యశారద, ప్రావీణ్య, జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు సురేఖ మాట్లాడుతూ వరంగల్ నగర పురోభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్ట్ కు త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. ఇప్పటికే జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్యాసింజర్ సర్వీసులతో పాటు కార్గో సేవలు అందించే దిశగా మామునూరు ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసేలా ముఖ్యమంత్రి గారితో చర్చిస్తామని మంత్రి సురేఖ చెప్పారు. ఇందుకు అవసరమైన భూసేకరణకు పై మంత్రులు చర్చించారు. కార్గో సర్వీసులు అందుబాటులోకి వస్తే కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఉత్పత్తుల రవాణాకు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తల రాకపోకలకు ఉపయుక్తంగా వుండి వరంగల్ నగర పురోగతి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఊతంగా నిలుస్తుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తెచ్చి చేతల ప్రభుత్వంగా నిరూపించుకున్నదని మంత్రి సురేఖ తెలిపారు. జిడబ్ల్యుఎంసి మాస్టర్ ప్లాన్ ను వేగంగా అమలుచేసేలా ప్రత్యేక అధికారిని నియమించాలని మంత్రి సురేఖ, వరంగల్ ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంఎయుడి ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ను ఆదేశించారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలనీ, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను నిర్దేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పనులు కట్టుదిట్టంగా చేపట్టాలని, వీటికి అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు మార్గనిర్దశనం చేశారు. 41 కిలోమీటర్ల వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మొదటి దశలో 20 కి.మీలు, రెండవ దశలో 10 కి.మీలు, మూడవ దశలో 9 కి.మీల రోడ్డు పనులు చేపట్టేలా ప్రణాళికను అమలు చేయాలని మంత్రులు సూచించారు. ఇందుకు 911 ఎకరాల భూసేకరణ చేయాల్సి వుందని అధికారులు తెలిపారు. భద్రకాళీ దేవాలయానికి అనుబంధంగా వున్న భద్రకాళి చెరువు పూడికతీత పనులను వెనువెంటనే ప్రారంభించాలని మంత్రులు అధికారులకు సూచించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డిపిఆర్ ను వెంటనే సిద్ధం చేసి, వేగంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ నెలలోనే కాళోజీ కళాక్షేత్రాన్ని కూడా ప్రారంభిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు ఉన్నతాధికారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరాలపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**ఐనవోలు,నవంబర్05,ప్రభాతవార్త:** కక్కిరాలపల్లి గ్రామంలోని జడ్పీహె చ్ఎస్ పాఠశాలలో ఓపెన్ డోర్ చ ర్చ్ ఆధ్వర్యంలో హ్యాండ్ ఆఫ్ హో ప్ హైదరాబాదు వారి సౌజన్యంతో మంగళవారం ఉచిత మెగా వైద్య శి బిరం నిర్వహించారు.వివిధ ఆరో గ్య సమస్యలతో వచ్చిన దాదాపు 350మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.ఎక్రే, ఈ సీ జీ,బీపీ షుగర్ పరీక్షలతో పాటు దంత కంటి పరీక్షలు చేసి కంటి అ ద్దాలు ఇచ్చారు.అనంతరం గ్రామ నివాసి జిల్లా నరేష్ బాబు ఎంబిబి ఎస్ చదువు పూర్తయిన సందర్భం గా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో రెవ డా, జోసఫ్,తిమల్, డా,జయరాజ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు రా మకృష్ణ,కార్యదర్శి నిర్మల్ కుమార్, చర్చి సభ్యులు ఆరూరి ఏలియా, మాజీ ఎంపిటిసి తాటికాయల ర మేష్,మాజీ సర్పంచ్ కంజర్ల రమేష్ , మాజీ ఉప సర్పంచ్ బొల్లం ప్రకాష్, కారోబార్ అలువాల సుదర్శన్,చర్చి పాస్టర్ కంజర్ల భాస్కర్,పైండ్ల సంప త్ ,గుండెపు పెంకన్న ,మధుకర్,సు రేష్ ,వేణు,డేవిడ్,ఆశ వర్కర్లు,పం చాయతీ సిబ్బంది,వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.



## ఆటో కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలిన్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి





**- మహాధర్నాలో కేటీఆర్ తో కలిసి నన్నపునేని నరేందర్**

**ప్రభాతవార్త, పోచమ్మ మైదాన్ :** కార్పొరేషన్ హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన మహాధర్నా కు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసి మద్దతు పలికిన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పొట్టకొట్టిందని లక్షలాది మంది ఆటో కార్మికులు దయనీయ పరిస్థితులలో రోడ్డునపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వమే ఆటో కార్మికులను ఆదుకోవాలని వారికి నెలకు రూ.12 వేల చొప్పున భృతి ఇవ్వాల్సిందేనని ముఖ్యంగా చనిపోయిన ఆటో కార్మికులకు 20 లక్షల పరిహారం అందించాలని నరేందర్ పేర్కొన్నారు. అనంతరం ఆటోలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి నరేందర్ ప్రయాణించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, బిఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు, వరంగల్ తూర్పు ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు సంజీవ, శ్రీధర్ రెడ్డి, సంజీవ్,బాబు సదానందం, స్వామి, జయరాం, యాకుబ్, రమేష్, శివ, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.




## కుల గణన సర్వేలో ఆరె అని వ్రాయించాలి

**ఆరె కుల సంక్షేమ సంఘం నడికూడ మండల అధ్యక్షుడు లోకటి నగేష్ రావ్**



**నడికూడ, నవంబర్ 05,ప్రభాతవార్త:** ఆరె కులస్తులు అందరూ జన గణన, కులగణన సర్వేలో ఖీఆరెఖీఅని వ్రాయించాలని ఆరె కుల సంక్షేమ సంఘం నడికుడ మండల అధ్యక్షుడు లోకటి నగేష్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది బిసి డి 34 కు సంబంధించినదని కొంత మంది మన కుల బంధువులు, మేధావులు, విద్యార్థులు ఓ బి సి కోసం కులగణన అనుకుంటున్నారని ఈ కులగణన అనేటువంటిది ఓబీసీకి సంబంధించింది కాదని,స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ కులగణన అని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుంది కాబట్టి దీన్ని ఆరె కులస్తులంతా గమనించాలని అన్నారు.ఎలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే ఆరె అనే పదానికి కట్టుబడి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరె అనేటువంటి విషయాన్ని కులగణనలో రాయించాలని సోషల్ మీడియాలో కూడా విస్తృత ప్రచారం చేయాలని ఆయన కోరారు.

# నేడు నీటి సరఫరా బంద్

**చార్ బౌలి వాటర్ ట్యాంక్ యందు దెబ్బతిన్న వాల్వ్ కు కొనసాగుతున్న మరమ్మత్తుల**

**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:** వరంగల్ పరిధి చార్ బౌలీ వాటర్ ట్యాంక్ యందు 450 ఎం ఎం డయా వాల్వు దెబ్బ తినడం జరిగింది. దీంతో వాల్వు మరమత్తు పనులు కొనసాగుతున్నందున నేడు (బుధవారం) వాటర్ ట్యాంక్ పరిధిలోని ప్రాంతాలైన గిర్మాజి పేట మండి బజార్ నిజాంపుర రాధికా టాకీస్ గల్లీ లక్ష్మిపురం పాత కొత్త చార్ బౌలి ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని కావున ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని బల్దియా ఈ ఈ శ్రీ రామోజు శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.

# నేటి నుంచి కులగణన సర్వే

**హన్మకొండ బ్యూరో.. ప్రభాత వార్త:** కులగణనను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం. నేటి నుంచి తెలంగాణ వ్యాప్తంగా కులగణన సర్వే ప్రారంభం కానున్న తరుణంలో సర్వం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే బీసీ జనాభా గణాంకాల సేకరణకు ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు సూచన మేరకు ప్రభుత్వం ఉత్తర్వుల విడుదల చేసింది. బీసీ కులగణనకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ భూసాని వెంకటేశ్వర్ రావును నియమించారు. నెలరోజుల్లో కమిటీ రిపోర్టు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలను శాస్త్రీయమైన పద్ధతిలో తేల్చాలని హైకోర్టు సూచించింది. దీని కోసం 2 వారాల్లో డెడికేటెడ్ కమిషన్‌ను నియమించాలని అక్టోబర్ 30న ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం వారం రోజుల్లోనే ఈ కమిషన్ ను నియమించింది.డిసెంబర్ 9లోగా బీసీ కులగణన పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది. బీసీ వర్గాల్లోని కులాలు, వాటి ఉపకులాల లెక్క తేల్చబోతున్నారు. వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతుల వివరాలను సైతం సేకరించనున్నారు. మొత్తం 60 రోజుల్లో ప్రక్రియ పూర్తి కానున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. కులగణనకు అవసరమైన ప్రొఫార్మాను బీసీ కమిషన్ ఇప్పటికే తయారు చేసింది. దాదాపు 54 నుంచి 64 ప్రశ్నలతో ప్రశ్నావళిని సిద్ధం చేసినట్టు సమాచారం.రాష్ట్ర వ్యాప్తంగా ఒకే దశలో బీసీ గణన చేపట్టి పూర్తి వివరాలను సేకరించనున్నారు అధికారులు. ఈప్రక్రియ త్వరగా పూర్తి చేస్తామంటున్నారు. ఇందుకు దాదాపు 80 వేల మంది ఎన్యుమరేటర్లు, 10 వేల మంది సూపర్ వైజర్లు అవసరమవుతారని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే సిబ్బందికి హైదరాబాద్‌లో మాస్టర్ ట్రైనింగ్ పూర్తి అయ్యింది. ఈ శిక్షణ తీసుకున్న వారంతా జిల్లాల్లో ఇతర సిబ్బందికి అవగాహన కల్పిస్తారు. కులగణన పూర్తి చేసి..ఆ వివరాలను కంప్యూటర్‌లో పొందపరుస్తారు. ఏ రోజు వివరాలను ఆ రోజే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. జిల్లాల కలెక్టర్లు బాధ్యతలను పర్యవేక్షిస్తారు. మొత్తం వివరాలను బీసీ కమిషన్ పరిశీలించి.. వాటిని క్రోడీకరించి స్థానిక సంస్థల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్లను సూచిస్తూ ప్రభుత్వానికి రిపోర్టును సమర్పించనుంది.

# సాయుధపోరాట యోధుడు నల్లనర్సింహులు విగ్రహావిష్కరణ

**- హాజరైన సీపీఐ ఆల్ఇండియా కార్యదర్శి ఎల్.నారాయణ**



*పాలకుర్తి, నవంబరు 5 (ప్రభాతవార్త) :* పాలకుర్తి మండలకేంద్రంలో విగ్రహ కమిటీ అధ్యక్షులు మాచర్ల సారయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నల్లనరసింహులు విగ్రహాన్ని సీపీఐ ఆల్ ఇండియా కార్యదర్శి ఎల్.నారాయణ ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్ల నరసింహులు జనగామ ప్రాంత దళం నాయకుడని, చారిత్రాత్మక తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన ఆంధ్ర మహాసభలో అత్యంత కీలకపాత్ర వహించి వేలాదిమంది యోధులతో నిజాం ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తూ విరోచిత విముక్తి పోరాటంలో ఎన్నో త్యాగాలు చేసి ఎన్నోసార్లు పోలీసులకు పట్టుబడి చిత్రహింసలకు గురై కోర్టుకేసులు ఎదుర్కొని మూడుసార్లు ఉరిశిక్ష విధించబడి కోర్టులో అత్యంత ధైర్యంగా తన వాదనను వినిపించి న్యాయస్థానాల చేతనే తెలంగాణ టైగర్ అని కీర్తింపబడ్డ సామాన్యుడే ఆ సామాన్య వీర కిశోరం నల్ల నరసింహులు అన్నారు. నరసింహులు గ్రామం కడవెండి ఆయన మామూలు పేద పద్మశాలి కుటుంబం చేనేత పనిచేసి ఉర్దూ మీడియంలో ఏడవ తరగతి వరకు మాత్రమే చదువుకున్నాడని, దోపిడి వ్యతిరేక ఉద్యమిస్తూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఏళ్ల తరబడి అజ్ఞాతంలో ఉంటూ సాయుధ యోధులను చేసి చరిత్రలో నిలిచిపోయే వీరునిగా రూపొందించుకున్నారన్నారు. ప్రతీ గ్రామీణులను సంఘటిత పరుస్తూ భువనగిరిలో జరిగిన 11వ ఆంధ్ర మహాసభ ద్వారా గ్రామ దళ నిర్మాణ రంగంలోకి దూసుకవెళ్లిన నరసింహులు అన్నారు. గ్రామాలలో సంఘం దళాలను నిర్మించి స్వయంగా నాయకత్వం వహించిన పార్టీ అగ్రనాయకుల సమన్వయంతో విప్లవించిన కొదమసింహం నర్సింహులు దొరలకు రజాకార్లకు సింహస్వప్నమై నిద్రలేకుండా చేశారన్నారు. మొదటి తిరుగుబాటు తన సొంత ఊరు కడవెండి నుంచే మొదలుపెట్టి నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా దోపిడి దారులైన భూస్వాములను తరిమికొట్టేందుకు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని, తెలంగాణ ప్రాంత ప్రజల చేత విప్లవ సింహంగా పిలుచుకోబడ్డ నరసింహులు అన్నారు. నేటి యువతరం ఇటువంటి వీరుడి గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు ఎండి.అబ్బాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజిరెడ్డి, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షులు చింతకింది అరుణ, అధ్యక్షులు మాచర్ల సారయ్య, ప్రధాన కర్యాదర్శి దేవసని కృపాకర్, కోశాధికారి కూరపాటి సుదర్శన్, మేడారపు సుధాకరన, పెనుగొండ రమేష్, బైరు భార్గవన, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు రమేష్, పోగు శ్రీనివాస్, మాచర్ల పుల్లయ్య పాల్గొన్నారు.

జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## మంత్రి సురేఖను కలిసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



*పాలకుర్తి, నవంబరు 5 (ప్రభాతవార్త) :* పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను మంత్రికి ఎమ్మెల్యే వివరించి పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తూ ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మంత్రి కొండాసురేఖు కోరారు. ఈసందర్భంగా మంత్రి సురేఖ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## జనగామలో కలకలం సృష్టించిన చైన్‌స్నాచింగ్

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘటన**

**- విద్యార్థి పేరుతో చొరబడిన గుర్తుతెలియని వ్యక్తి**



*జనగామ టౌన్, నవంబరు 5 (ప్రభాతవార్త) :* జనగామ జిల్లాకేంద్రంలో విద్యార్థి పేరుతో ఓ గుర్తు తెలియని దుండగుడు నేరుగా ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాల లైబ్రరీలోకి చొరబడి లైబ్రేరియన్ దివ్యాంగుడైన ఉపేందర్‌పై దాడిచేసి మెడలోని గోల్డ్‌చైన్‌ను ఎత్తుకెళ్లిన ఘటన మంగళవారం నెలకొంది. సంఘటనకు సంబంధించి బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. రెండురోజులుగా రెక్కి నిర్వహించిన ఓ గుర్తుతెలియని వ్యక్తి నేరుగా ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భూక్య ఉపేందర్‌ను వెంబడించిన సదరు వ్యక్తి లైబ్రేరియన్ తాళం అతడే తీసి గదిలో కి వెళ్లగానే కిటికి తలుపు తీయమని ఉపేందర్‌కు తెలిపి వెనుకనుంచి నెట్టి కిందపడేసి ఉపేందర్ మెడలోని బంగారు గొలుసును పట్టుకొని లాగడంతో బాధితుడు ఉపేందర్ సదరు దుండగుడితో ప్రతిఘటించగా ఉపేందర్‌పై దాడిచేసి మరీ తులంనర బంగారు గొలుసును లొక్కొని ఉడాయించాడు. ఈసంఘటనలో ఉపేందర్ వద్దనున్న సెల్‌పోన్ సైతం దూరంగా పడవేయడంతో కొంతసేపటికి తేరుకున్న ఉపేందర్ సెల్‌ఫోన్‌తో కింద ఉన్న కళాశాల సిబ్బందికి తెలియచేయడంతో హుటాహుటిన వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈసంఘటనపట్ల కళాశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటనపై కేసు నమోదు చేసి సీసీటీవీ పుటేజీల ఆధారంగా దుండగుడిని పట్టుకునేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈసంఘటనలో గాయపడిన దివ్యాంగుడైన భూక్య ఉపేందర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

**- చైన్‌స్నాచింగ్ పాల్పడిన వ్యక్తి వివరాలు తెలియచేయాలి..:**



జనగా మ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో రికార్డు అసిస్టెంట్‌గా లైబ్రేరియన్‌లో విధులు నిర్వహిస్తున్న దివ్యాంగుడైన భూక్య ఉపేందర్‌పై దాడిచేసి చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తి సీసీటీవీ పుటేజీ ఆధారంగా బైక్‌పై వెనుక కూర్చున్న వ్యక్తి (బ్లాక్ కలర్ షర్ట్ ) ని గుర్తుపట్టిన వారు జనగామ పోలీస్‌స్టేషన్‌కు చెందిన సీఐ 8712685202 నంబర్ లేదా ఎస్ఐ 8712685259 నంబర్లకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

## హామీలు అమలుచేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం



*బచ్చన్నపేట, నవంబరు 5 (ప్రభాతవార్త) :* ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. మంగళవారం బచ్చన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఇంత వరకు వేయలేదన్నారు. రైతులందరికి రుణమాఫీ ఇంతవరకు పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. మూడు పంటలకు రైతుభరోసా ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఒక్కపంట కూడా ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఏ ఒక్కరూ రోడ్డుమీదికి రాలేదన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అన్నివర్గాల ప్రజలు రోడ్లెక్కి ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ధాన్యంను వెంట వెంట మిల్లర్లకు తరలించామన్నారు. నేడు ధాన్యం అంతా ప్రైవేటుకు అమ్మేసారని, అంతేగాకుండా బీఆర్ఎస్ హయాంలో ప్రతీ చెరువును గోదావరి జలాలతో నింపగా నేడు చెరువులు ఎండిపోయి ఎక్కిరిస్తున్నాయన్నారు. ముఖ్యంగా రైతుల పంటను కొనుగోలు చేయడంలో సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలు అమలులో సర్కార్ ఘోరంగా విఫలమైందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రకారం అన్నిపథకాలు తూచ తప్పకుండా అమలుచేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ప్రజా రైతు సంక్షేమంను మర్చిన కాంగ్రెస్ ప్రభుత్వంకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ప్రజలు ఏ ప్రభుత్వం ఏ విధంగా చేసిందో గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ పూర్ణచందర్, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, నాయకులు నరెడ్ల బాల్‌రెడ్డి, పందిపెల్లి సిద్దిరాంరెడ్డి, షబ్బీర్, గంధమల్ల నరేందర్, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి పర్వదినం

**-కిటకిటలాడిన ఆలయాలు**



*మహబూబాబాద్,నవంబర్5,(ప్రభాతవార్త):* నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మహిళలు పెద్దఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని పలు ఆలయాలు కిటకిటలాడాయి. కార్తీక శుద్ధ చతుర్ధి రోజున నాగుల చవితి పర్వదినాన్ని జరుపుకుంటారు. పట్టణంలోని మహిళలు తమ సమీపంలో ఉన్న పుట్టలు, ఆలయాల వద్దకు వెళ్లి క్షీరాభిషేకం చేశారు. పట్టణంలోని క్యాబిన్ ప్రాంతంలో ఉన్న నాగేశ్వరాలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించి క్షీరాభిషేకం నిర్వహించారు. పలు ఆలయాల్లో వేదపండితులు, ఆచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## సోమన్నను దర్శించుకున్న ప్రభుత్వ న్యాయవాది

*పాలకుర్తి, నవంబరు 5 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో గల సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హరిహర క్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోగల కోర్టులో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ న్యాయవాది చిలుకమారి వెంకటేశ్వర్లు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వార్లను చండిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ న్యాయవాది వెంకటేశ్వర్లుకు ఆలయ అధికారులు అర్చకులు స్వామివారి ప్రసాదాలు అందచేశారు.

## వైద్యులు, సిబ్బంది గైర్హాజరు పట్ల డిఎంఅండ్ హెచ్‌వో ఆగ్రహం

*(ప్రభాతవార్త,బచ్చన్నపేట, నవంబర్ 05:*



మండల కేంద్రంలోని సీహెచ్సీని మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు వైద్య సేవలు ఎలా అందిస్తున్నారన్న విషయాన్ని స్వయంగా ఆయనే రోగులను ఆడిగి తెలుసుకున్నారు. ఇంత పెద్దాసుపత్రిలో వైద్యులు రాత్రి వేళల్లో ఉండడం లేదన్న పిర్యాదులు, పోన్లు వస్తున్నాయని అన్నారు. మూడు షిఫ్టులుగా డాక్టర్లు, సిబ్బంది విధులు నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వాసుపత్రి పట్ల ప్రజల్లో పూర్తి నమ్మకం కలిగేలా ఆసుపత్రిలో సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఆసుపత్రి ఆవరణను, గదులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అన్ని రకాల పరీక్షలు ఖచ్చితంగా చేయాలన్నారు. ఆశ వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖా పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ సుదర్శన్ రెడ్డి, సృజన, ప్రసన్నకృష్ణ, సీహెచ్ జంగమ్మ, అంబిక, ఫార్మసిస్టు శ్రీనివాస్, స్టాఫ్ నర్సు శ్వేత, రోహిణి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడాకారుడికి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్

నర్సంపేట, నవంబర్ 5, (ప్రభాతవార్త)

రాష్ట్రస్థాయి అండర్-17 కబడ్డీ పోటీలకు సెలెక్ట్ అయిన మిని స్టేడియం కబడ్డీ క్రీడాకారుడు జన్ను విష్ణువర్ధన్‌ను వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్,ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్ఆర్ యూనివర్శిటీ వరంగల్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అభినందించి ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని సత్యవాణి ఆధ్వర్యంలో కబడ్డీ కోచ్ యాట రవికుమార్ శిక్షణలో మిని స్టేడియం నర్సంపేటలో ప్రతిరోజు కొనసాగుతున్న కబడ్డీ శిక్షణ శిబిరాన్ని వినియోగించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి



కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సెలెక్ట్ మినీ స్టేడియం నర్సంపేట నుండి సెలెక్ట్ అవడం ఆనందంగా ఉందని కబడ్డీ క్రీడ కోసం క్రీడాకారుల అభివృద్ధి కోసం ఎలాంటి ఆర్థిక మరియు ఆర్థికేతర సహకారాలు కావాలన్నా అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రెటరీ సోనబోయిన సారంగపాణి, వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చెన్నబోయిన రామదాసు, నర్సంపేట డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు గూడెపు భిక్షపతి, వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి బానోతు దేవిలాల్, నాడెం సంతోష్, వెటర్నటీ డాక్టర్స్ శ్రీకాంత్, శ్రవణ్, సిరిపురపు మహేష్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యవర్గంలో పెండెం శివానంద్‌కు చోటు

నర్సంపేట, నవంబర్ 5, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం(టిఆర్పిఎస్) రాష్ట్ర కార్యవర్గంలో నర్సంపేట పట్టణానికి చెందిన పెండెం శివానంద్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియామకమయ్యారు.హైదరాబాద్‌లోని ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా పెండెం శివానంద్ మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధి లక్ష్యంగా టిఆర్పిఎస్ పనిచేస్తుందని అన్నారు.చేనేత కార్మికుల సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు.తనపై నమ్మకముతో రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.తన అభివృద్ధికి సహకరించిన నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు బాల్నే సర్వేశం, పట్టణ అధ్యక్షులు రుద్ర ఓంప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు

నర్సంపేట, నవంబర్ 5, (ప్రభాతవార్త)



ద్వారకపేట, పసుపునూటి కాలువ, కార్తీక మాసం శుద్ధ నాగుల చవితి మంగళవారం పర్వదిన శుభ సందర్భంగా మన పసుపునూటి కాలువ మీద నాగమయ్య ఆలయంలో సుబ్రహ్మణ్యం స్వామికి గత 30 సంవత్సరాల నుండి నాగదేవతకి నిత్య పూజలు,పాలాభిషేకాలు,భక్తులచే మొక్కులు సంతాన,వివాహాది నాగదోషములు,అర్చనాది పూజా కార్యక్రమాలు అన్నీ కూడా నిర్విరామంగా జరుగుతున్నాయి.భక్తుల కోరికలకు నిలువై ఉన్న దేవాలయంలో ఈ కార్తీక శుద్ధ చవితి నాగుల చవితి మంగళవారం రోజున ఉదయం 6గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలె అభిషేకములు,అర్చనలు ఘనంగా జరిగాయి.భక్తులందరూ కూడా అట్టి సమయానికి దర్శించుకొని పుట్టలో పాలు పోసి అమ్మవారికి చలిమిడి ముద్దను సమర్పించి నాగమయ్య కృపకు పాత్రులు అయ్యారు.ఆలయ అర్చకులు ముదుంబై రామానుజాచార్యులు, శ్రీకరాచార్యులు భక్తులకు అర్చన ఆశీర్వాదములు ఘనంగా ఇచ్చారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

దుగ్గొండి, నవంబర్ 5, (ప్రభాతవార్త)

మండలంలోని గుడ్డెలుగుపల్లి గ్రామానికి చెందిన కందికొండ జయేందర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.ఈ మృతుని కుటుంబానికి మంగళవారం నాయిబ్రహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేసి మృతిని కుటుంబాన్ని పరామర్శించారు.ఎలా మృతి చెందారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ పరామర్శలో నాయి బ్రహ్మణ సేవ సంఘం మండల అధ్యక్షుడు యాదగిరి సుధాకర్, ఉపాధ్యక్షుడు యాదగిరి రాములు, కార్యదర్శి పుట్టపాక రాజేందర్, కోశాధికారి యాదగిరి మధు, సభ్యులు రాంబాబు, కుమారస్వామి, గోవర్ధన్, కరుణాకర్, నవీన్, సుదర్శన్, శ్యామ్,నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రభుత్వ పాలన ఉన్నట్టా లేనట్టా..!

నల్లబెల్లి, నవంబర్ 5, (ప్రభాతవార్త)



ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా ప్రజలను అయోమయానికి గురి చేస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉన్నట్టా లేనట్టా అని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తడక వినయ్ గౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రుల మధ్య కులగణన సర్వేపై సరైన స్పష్టత లేదని రాష్ట్ర ప్రజలు అయోమయానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో మంత్రులు ఒకరికి ఒకరు పొంతన లేకుండా కులగణన సర్వేతో పాటు ప్రభుత్వ పథకాల అమలు విషయంలో సైతం మాట్లాడడం శోచనీయమన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి యాదాది సమీపిస్తున్న తరుణంలో ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు.గత 10సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో సమగ్ర సర్వే నిర్వహించి ఆ సర్వేకి సంబంధించిన గణాంకాలు ఉన్నప్పటికీ నాటినుండి నేటి వరకు స్పష్టత ఇవ్వకుండా ప్రజలను మోసగించారన్నారు.ఇదే తరహాలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం కాలయాపన చేసే దిశగా తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఆయన పేర్కొన్నారు.ఏ ఒక్క ప్రభుత్వ పథకం కింద స్థాయి వరకు ఇప్పటివరకు అందిన దాఖలాలు లేవని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం,జాప్యం వల్ల మొత్తం కుంటిపడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పొన్నం ప్రభాకర్ సర్వే ఆధారంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అనడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఈ సమస్యలన్నింటిని చూసినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాలన ఉన్నట్టా లేనట్టా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఆయన తెలిపారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహ మంత్రులు రాష్ట్ర ప్రభుత్వం ఒక స్పష్టతతో ముందుకు సాగుతూ ప్రజలను అయోమయానికి గురి చేయకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చే వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ఉద్యమం చేయక తప్పదు అన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయండి

నర్సంపేట, నవంబర్ 5, (ప్రభాతవార్త)



చెకుముఖి సైన్స్ సంబరాలు 2024ను విజయవంతం చేయాలని ఎంఈవో సారయ్య అన్నారు. చిన్నారి విద్యార్థిని విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి సైన్స్‌లో ప్రావీణ్యతను పెంచడానికి సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి శాస్త్రీయ ఆలోచనలు పరిశీలన శక్తిని పెంపొందించడానికి ప్రతి సంవత్సరం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వ సౌజన్యంతో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని ఇవి ప్రతి విద్యార్థికి అత్యంత ఆవశ్యకము పాఠశాల స్థాయి నంబర్ 7వ తేదిన మండల స్థాయి నవంబర్ 21 జడ్పీహెచ్ఎస్ బాలుర హైస్కూల్లో జిల్లా స్థాయి నవంబర్ 28 గీతాంజలి శివాని పాఠశాల మహేశ్వరంలో జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా చేతికి సైన్స్ సంబరాల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. జెవివి నర్సంపేట అధ్యక్షులు పి.కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర నవీన్, జెవివి బాధ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం

ఖానాపురం, నవంబర్ 5, (ప్రభాతవార్త)



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఐ ప్రకాష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఆశాలను ఉద్దేశించి మాట్లాడుతూ నవజాత శిశు సంరక్షణ ఆవశ్యకత గురించి అవగాహన కలిగి ఉండాలని,పుట్టిన వెంటనే పిల్లకు తల్లికి అనుబంధం కలిగి ఉండడం,పుట్టిన వెంటనే ఒక గంటలోపు బిడ్డకు తల్లిపాలు అందించడం ముర్రు పాలు పట్టించడం చాలా ముఖ్యమని ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు.మాంస కృతులు,ఖనిజ లవణాలు,కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉండటం వల్ల ఆ పసి పాపకు తాగించడం తప్పనిసరి చేయాలని తల్లికి బిడ్డకు సంరక్షణ చేయాలని అన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,బరువు తక్కువ పుట్టిన పిల్లలకు మెత్తని నులి దుస్తుల్లో ఉంచాలని,వెచ్చగా ఉండేలా చూడాలని పుట్టిన వెంటనే శిశువు ఏడ్చేటట్లు చూడాలని అన్నారు.,శిశువు ఎన్నిసార్లు పాలు తాగితే అన్ని సార్లు పాలు ఇవ్వాలని ఆశా కార్యకర్తలకు చెప్పారు.జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైనా వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించాలని,టీకాలు వేయించుకొని పిల్లలను గుర్తించి తప్పనిసరిగా వారికి కూడా టీకాలు అందేలా చేయాలని అన్నారు.కీటక టీబి నిర్మూలన కార్యక్రమము మరియు కుష్ఠు నివారణ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు.బిపి షుగర్ పేషెంట్లను గుర్తించి వారికి మందులు అందించాలని ఆరోగ్య విద్య బోధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, పల్లె డాక్టర్ డాక్టర్ రుచిత, డాక్టర్ కల్పన, డాక్టర్ సునీత, సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, వైద్య సిబ్బంది కనకలక్ష్మీ, పరోషిని, సునీత, సుజాత, సుజాత, జ్యోతి, వినోద, ప్రతిభ, జ్యోతి, రమ్య, ఫార్మసిస్ట్ శ్రీనివాస చారి, ల్యాబ్ టెక్నీషియన్ వేణుగోపాల్, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, మండలంలోని ఆశాలు అందరూ పాల్గొన్నారు.

## క్రీడాలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుంది

-రాష్ట్ర స్థాయికి విద్యార్థుల ఎంపిక

దుగ్గొండి, నవంబర్ 5, (ప్రభాతవార్త)



విద్యార్థులు క్రీడాలతో మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని పాఠశాల ప్రిన్సిపల్ ఒడెల మల్లయ్య అన్నారు.మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్‌జిఎఫ్ఐ నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఏడుగురు విద్యార్థులు ఎస్ వేణుకుమార్, అజయ్, రాంచరణ్, నితిన్, అఖిల్, నిఖిల్ నాయక్, యశ్వంత్‌లు పాల్గొన్నారు.ఇద్దరు విద్యార్థులు వేణుకుమార్, డిస్క్‌త్రో ద్వితీయ బహుమతి, అజయ్ లాంగ్‌జంప్‌లో ప్రథమ బహుమతులు పొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు.అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.ఆయన మాట్లాడుతూ క్రీడాలతో శారీరక దారుఢ్యం పెంపొందిస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపల్ చల్లా సతీష్, ఉపాధ్యాయులు శ్రీలత, పిఈటి సతీష్, కుమార్, కోటీ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలి

## ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి

ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం మొగుళ్లపల్లి మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లాకు విచ్చేసిన ప్రత్యేక అధికారికి జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



రైతులకు ఇబ్బంది తలెత్తకుండా జిల్లాలో కొనుగోళ్ల చేపట్టాలని, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ళ జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సన్న, దొడ్డ రకం ధాన్యం బస్తాలు విడివిడిగా భద్రపరచాలని, రకాలు గుర్తించడానికి వీలుగా చేరిగిపోకుండా గుర్తులు వేయాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగింగ్ చేసిన మిల్లులకు రవాణా చేసేందుకు, రవాణాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మిల్లర్లు ధాన్యం దిగుమతికి జాప్యం జరుగకుండా హమాలీలను సిద్ధంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి మన జిల్లాకు ధాన్యం రాకుండా సరిహద్దులో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ఠ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఏ సిఎస్ చైర్మన్ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని వివిధ గ్రామాల్లో బుధవారం పర్యటించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్, బి.దిలీప్ కుమార్, డాక్టర్, యు . నాగభూషణం , డాక్టర్ వి.విశ్వతేజ మరియు జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ వరి పొలాలను, ప్రత్తి చేనులను మరియు మిర్చి తోటలను సందర్శించారు. ప్రత్తిలో రసం పీల్చు పురుగుల అధికంగా ఉన్నట్లు గుర్తించి, వాటి నివారణకు డాఫెంతయురాన్ అనే మందును 1.25 గ్రాములు లేదా అసిఫేట్ 1.5 గ్రా లీటర్ నీరు చొప్పున కలిపి పిచికారి చేసుకుకోవాలని సూచించారు. అలాగే ప్రస్తుతం మిర్చి తోటలో తామర పురుగు గమనించి వీటి నివారణకు ఫిప్రోనిల్ 2ఎంఎల్ లేదా స్పినోసాడ్ 0.3ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వరి నూతన చిరుసంచి వంగడాలను రైతు పొల్లాలో పరీక్షించి వాటి పనితనాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో మండల వ్యవసాయ అధికారులు వాసుదేవ రెడ్డి, ఐలయ్య, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జీఎం ను కలసిన నాయకులు

భూపాలపల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త,



నూతనంగా భూపాలపల్లి ఏరియాకు విచ్చేసిన సింగరేణి జనరల్ మేనేజర్ శ్రీ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి గారిని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీఎం ను ఘనంగా శాలువాతో బోకే మాలలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది . అండర్ గ్రౌండ్ లో త్రాగునీరు గాలి మెయిన్ రైడింగ్ కార్మికుల పనిముట్ల కోసం క్లుప్తంగా చర్చించడం జరిగింది ఇట్టి విషయాన్ని స్పందించిన జనరల్ మేనేజర్ గారు త్వరలోనే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సాధ్యమైన మేరకు పరిష్కరి స్తానని హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య ఉపాధ్యక్షులు దాసరి జనార్ధన్ ఇరేటి శ్రీధర్ తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్ నామాల శ్రీనివాస్ కాసర్ల ప్రసాద్ రెడ్డి ఐలన్న తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జీఎంకు ఘన సన్మానం

భూపాలపల్లి, నవంబర్ 05, ప్రభాత వార్త



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన ఏనుగు రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఓకే అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు సదానందం, బ్రాంచ్ నాయకులు బాషణపల్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళాలు

భూపాలపల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు వ్యాపార వాణిజ్య సంస్థలు తమ వంతుగా విరాళాలను సేకరించారు. మంగళవారం భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్సై సుధాకర్ లకు విరాళాలను అందజేశారు. మంగళవారం సీసీ కెమెరాలు ఏర్పాటుకై భూపాలపల్లి లోని కిరాణా వర్తక సంఘం వారు 2,10,000/ రూపాయలు, జువెలరీ షాప్స్ యూనియన్ వారు 91 వేల రూపాయలు, ఫర్టిలైజర్స్ యూనియన్ వారు 54 వేల రూపాయలు, మొత్తంగా 3,55,000/ రూపాయలు సీసీ కెమెరాల ఏర్పాటుకై డొనేట్ చేయడం జరిగింది ఇదేవిధంగా భూపాలపల్లి లోని అన్ని వర్తక వాణిజ సంఘాలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటుని త్వరితగతం చేయవలసిందిగా భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు గారు పిలుపునివ్వడం జరిగింది.

# విద్య శాఖ సమీక్షలు కాదు, సమస్య లు పరిష్కరించండి

భూపాలపల్లి, నవంబర్ 05, ప్రభాత వార్త




విద్యాశాఖ పై సమీక్షలు కాకుండా సమస్యలను పరిష్కరించుటకు ముందుకు రావాలని ఏబీవీపీ ప్రాంత కార్య సమితి సభ్యులు వేల్పుల రాజు కుమార్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ మరియు పీజీ కాలేజ్ ఆవరణలో మంగళవారం విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ కేవలం విద్య శాఖ సమీక్షలకే పరిమితమై నియోజక మరియు జిల్లాలోని విద్యారంగా సమస్యల నిలయాలు గా విద్య సంస్థలు మారాయి అని గత కొన్ని రోజులగా పలు సంఘటనల వెలుగు చూస్తున్న కనీస చర్యలు తీసుకోలేదు అని,కమిషన్ లు ,కాంటాక్ట్ లా కోసమే సమీక్షలు ఏర్పాటు చేస్తున్నారు అని ఆరోపించారు. తిది హాల్ లో సమావేశాలు కాదు నేరుగా విద్యార్థుల వద్దకు,విద్య సంస్థల్లోకి వచ్చి సమస్యకు పరిష్కారం చూపాలని,ఇప్పటి కి పలు మార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించిన వాటి ఫలితం లేకుండా పోయిందన్నారు. కేవలం ఖాళీగా ఉన్న సీట్ల కోసం ,పోస్టు లా కోసం సమావేశాలు నిర్వహించడం తగదు అని అన్నారు. ఇప్పటి కైన విద్యారంగ సమస్యల పరిష్కరించకాక పోతే తీతీఋశ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో నాయకులు వికాస్,కౌశిక్, వినయ్,కార్తీక , నెహ్రు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగును పెంచాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,నవంబర్5,ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఆయిల్‌ఫామ్ సాగును పెంచాలని రాష్ట్ర ఉద్యాన సంచాలకులు ఎస్.కె యాస్మిన్ బాషా అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో ఆమె మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగును పంట మార్పిడి ద్వారా విస్తీర్ణం పెంచాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం, వ్యవసాయ అనుబంధ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చొరవతో టన్ను ఆయిల్ ఫామ్ గెలల ధర రూ.19,144కు పెరిగిందని అన్నారు. ప్రతి రైతు పంటమార్పిడి ద్వారా లాభదాయకమైన ఆయిల్‌ఫామ్ సాగుచేసి ఎకరానికి రూ.లక్ష ఆదాయం పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. ఎకరానికి రూ.50వేల రాయితీ సౌకర్యం ఉందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్న, శాఖ అధికారులు శాంతిప్రియదర్శిని, ఆర్.శాంతిప్రియ, శ్రీనివాసరావు, రాములు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి జీఎంగా రాజేశ్వర్ రెడ్డి

## జీఎంను కలిసిన ఏఐటీయూసీ నాయకులు

భూపాలపల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం గా రాజేశ్వర్ రెడ్డి నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ లు నూతన జీఎం రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విధుల్లో చేరిన జీఎంకు వారు శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి ఏరియాలో ఉన్న కార్మిక సమస్యలపై జీఎంతో కాసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజపల్లి సుధాకర్ రెడ్డి, మధు గాని విజేందర్, గంగసారపు శ్రీనివాస్, బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి, రవికుమార్, తాళ్ల పోషం, రాజారాం, దోర్నాల తిరుపతి, కరిముల్లా, ఎల్ శంకర్, పి శ్రీనివాస్, సదయ్య, రమేష్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ని కలిసిన సింగరేణి జీఎం

భూపాలపల్లి, నవంబర్ 05, ప్రభాతవార్త



భూపాల్ పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ మంగళ వారం క్యాంప్ కార్యాలయంలో ఇటీవల సింగరేణి జనరల్ మేనేజర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం భూపాల్ పల్లి ఏరియాలో భూసేకరణ తదితర సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించడం జరిగింది. జీఎం వెంట ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, డీజీఎం సివిల్ రవికుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ ఉన్నారు.

# శ్రీ వెంకటేశ్వర నర్సింగ్‌హోమ్‌ను సీజ్ చేయాలి

-డియంహెచ్‌వోకు వినతిపత్రం

అందజేస్తున్న రమేష్‌నాయక్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,నవంబర్5,ప్రభాతవార్త:

ఆరోగ్యశాఖ నియమనిబంధనలకు విరుద్ధంగా పలు నర్సింగ్‌హోమ్‌లు చలామని అవుతున్నాయని అందులో భాగంగా పట్టణంలోని శ్రీవెంకటేశ్వర నర్సింగ్‌హోమ్ అధిక ఫీజులు వసూలు చేస్తూ సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెంటనే అట్టి నర్సింగ్‌హోమ్‌ను సీజ్ చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం సంబందిత వినతిపత్రాన్ని జిల్లా డియంహెచ్‌వోకు అందజేశారు. అనంతరం



ఆయన మాట్లాడుతూ నిబందనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ వెంకటేశ్వర నర్సింగ్‌హోమ్ యాజమాన్యం డాక్టర్ అర్జున్‌రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. జిఎస్టి బిల్లు ఇవ్వకుండా ప్రభుత్వ ఖాజానాకు గండికొడుతున్నారని విమర్శించారు. జిఎస్టి బిల్లు అడుగగా దౌర్జ న్యానికి పాల్పడుతున్నారన్నారు. ఆసుపత్రికి కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా లేదని, మౌళిక సదుపాయాలు లేవని, సరైన మిషనరీలు కూడా లేవన్నారు. ధరల పట్టిక కూడా ఆసుపత్రిలో కనిపించడంలేదన్నారు. వెంటనే శ్రీవెంకటేశ్వర నర్సింగ్‌హోమ్‌ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సదరు ఆసుపత్రి ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరేష్‌నాయక్, హతిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి భవిష్యత్తుకు జెవివి బాసట

-మూఢనమ్మకాలను పారద్రోలడంతో వినూత్న కార్యక్రమాలెన్నో

-ఈ నెల 7న చెకుముకి టాలెంట్ పరీక్ష

-శాస్త్రీయ దృక్పథం, సైంటిఫిక్ టెంపర్ ఎదుగదలే లక్ష్యం

మహబూబాబాద్ రూరల్,నవంబర్5,ప్రభాతవార్త:






విద్యార్థుల భవిష్యత్తుకు జన విజ్ఞానవేధిక ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. జెవివి ఏర్పడి 36 సంవత్స రాలు కావోస్తున్నప్పటికీ శాస్త్రీయ దృక్పథం, మూఢనమ్మకాలు, సామాజిక శాస్త్రీయ సమస్యలపై ఎన్నో అవగాహన కార్యక్రమాలు, మరెన్నో వినూత్న కార్యక్రమాలు స్వచ్ఛందంగా చేయడంలో ముందుందని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కార్యాశాలలు నిర్వహించి అవగాహన కల్పించడం వంటివి గ్రామస్థాయి, మండలస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలలో కమిటీలుగా రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నుకొని కార్యాచరణ చేయడం జన విజ్ఞాన వేధిక లక్ష్యం. ముఖ్యంగా విద్య, వైద్యం, ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం వంటి రంగాల్లో సైన్స్ ఫలాలను విద్యార్థులకు, ప్రజలకు చేరవేసేందుకు నిరంతరం కృషిచేస్తుంది. పాఠశాలల స్థాయిలో చెకుముకి, సైన్స్ సంబరాలను ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆనవాయితి. పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్‌ను పెంపొందించేందుకు ప్రజా సైన్స్ ఉద్యమంగా స్వచ్ఛంద సేవలను అందించడం లక్ష్యంగా ఎంచుకున్నందుకు జెవివిని హర్షించదగ్గ విషయంగా భావించవచ్చు. మేధావివర్గం సభ్యులుగా డాక్టర్‌లు, న్యాయవాదులు, అద్యాపకులతోపాటు ఎంతోమంది సమాజ శ్రేయస్సు కోరే ఎన్నో వర్గాల మేధావులు జెవివి సభ్యులుగాపాల్గొని వారి వారి సూచనలను స్వచ్ఛందంగా ఇస్తున్నారు. ఈ నెల 7న జరిగే చెకుముకి పరీక్షలో 8,9తరగతులకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థులు పాల్గొంటున్నారని జెవివి జిల్లా అధ్యక్షుడు సాహితి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చొప్పరి శ్రీనివాసులు తెలిపారు.

## చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలి

మరిపెడ,నవంబర్5,ప్రభాతవార్త:



పాఠశాలల స్థాయిలోజరిగే చెకుముకి పోటీల్లో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జనవిజ్ఞానవేధిక మండల అధ్యక్షుడు వయగాని రామ్మోహన్ అన్నారు. మంగళవారం ప్రాథమిక పాఠశాలలో ఆయన మాట్లాడుతూ మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పోటీ పరీక్షలు నవంబర్ 7న ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలం నుండి ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ మొత్తం 3వేల మందికి పైగా పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ ద్వారా పిల్లలు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకుంటారని విద్యార్థిని విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకొని సృజనాత్మకతను వెలికితీయడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ దోహదపడుతుందన్నారు. విద్యార్థులందరు చెకుముకి పోటీల్లో పాల్గొని పరీక్షను విజయవంతం చేయాలన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎంఈవోకు ఘన సన్మానం

బయ్యారం,నవంబర్5,ప్రభాతవార్త:



బయ్యారం ఎంఈవోగా సుదీర్ఘకాలం పనిచేసిన భూక్య పూల్‌చంద్‌ను మంగళవారం ఉపాధ్యాయ సంఘాల నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో పి.దేవేంద్రచారి అధ్యక్షతన ఇక్కడ ఎంఈవోగా పనిచేసి బదిలీపై ఖమ్మం వెళ్లిన పూల్‌చంద్‌ను టిఎస్‌టిటిఎఫ్, యుటిఎఫ్, పిఆర్టియు, టిపిటిఎఫ్, టిటిఎఫ్, ఏటిఎఫ్, టిఎస్ సిపిఈయు సంఘాల మండల, జిల్లా నాయకులు మండల కాంప్లెక్స్ హెచ్.ఎంలు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పూలమాల, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని 8మండలాల్లో సుదీర్ఘకాలం పాటు ఎంఈవోగా సేవలందించారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు భద్రునాయక్, బాలునాయక్, రూప్లానాయక్, లింగ్యనాయక్, రాంజినాయక్, కిషన్, మోహన్, రవీందర్, వెంకన్న, ఉప్పలయ్య, గాయత్రి, కృష్ణ, భాస్కర్, భావ్‌సింగ్, లింగరాజు, లక్ష్మణ్, కోటయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎంఆర్‌సి బృందం పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పారదర్శకత పాటించాలి

కురవి,నవంబర్5,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో క్షేత్రస్థాయిలో పారదర్శకత పాటించి అర్హులైన పేదలకు లబ్ధిచేకూర్చాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో జరిగిన అవకతవకలు కాకుండా కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీల పేరుతో ఏకపక్షంగా ఎంపికలు చేయకూడదన్నారు. గ్రామసభలు నిర్వహించి అందరి సమక్షంలో కమిటీని ఎన్నుకోవాలన్నారు. డిసెంబర్ 25న సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, రమేష్, సారయ్య, నాగేశ్వర్‌రావు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల బహిరంగ వేలం

మహబూబాబాద్,నవంబర్5,ప్రభాతవార్త:

సారాయి, బెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను వరంగల్ డిప్యూటి కమిషనర్ జి.అంజన్‌రావు, మహబూబాబాద్ డిపిఈవో బి.కిరణ్‌ల ఆదేశాల మేరకు ఈ నెల 13న ఉదయం 11గంటలకు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు మహబూబాబాద్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.చిరంజీవి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేలంపాటలో పాల్గొనదల్చిన వారు వాహనధరలో 50శాతం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి పేరుమీద డిడి తీయాలని తెలిపారు. ఇట్టి వేలంపాటలో మహబూబాబాద్ ఎక్సైజ్‌తో పాటు కురవి, సీరోలు, డోర్నకల్, గార్ల, బయ్యారం పోలీస్ స్టేషన్‌లో కూడా ఉన్నట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనదల్చినవారిలో ఒక రోజు ముందుగా వచ్చి వాహనాలను చూసుకోవాలన్నారు. వేలంపాటలో పాల్గొని వేలంలో వాహనం వచ్చిన తర్వాత అట్టి వాహనం తీసుకొని యెడల అతని యొక్క డిడిని ప్రాఫిట్ చేయటం జరుగుతుందన్నారు. వేలంపాటలో పాల్గొని వాహనం రాని వారికి వారి డిడి వారికి ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాలి

బయ్యారం,నవంబర్5,ప్రభాతవార్త:



ఉపాధ్యాయుల సమస్యలు 90శాతం పరిష్కరించిన సంఘం పిఆర్‌టియు అని పిఆర్‌టియు మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పీఆర్‌టియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో తెలిపించాల న్నారు. పెండింగ్‌లో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను సాదించి తీరుతామ న్నారు. గత ప్రభుత్వంలో విద్యా, ఉద్యోగ రంగాలకై 30శాతం పీఆర్‌సి కోసం కోట్లాడి సాదించుకున్నామన్నారు. సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వచ్చే ఆర్థికసంవత్సరంలో మంజూరు చేయిస్తామన్నారు. రాజకీయ పక్షాల అభ్యర్థి కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయుల గొంతుకగా పనిచేసే అభ్యర్థిని శ్రీపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆయన వెంట నీలం శ్రీనివాస్‌రెడ్డి, మరుపాక రమేష్, గాయత్రి, వెంకటేశ్వర్లు, సుధాకర్, రామారావులు పాల్గొన్నారు.

## 1210.5 కిలోల ఎండు గంజాయి దహనం

మహబూబాబాద్,నవంబర్5,ప్రభాతవార్త:

జిల్లాలోని మహబూబా బాద్, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గత కొన్ని సంవత్సరాల నుండి పట్టుబడిన గంజాయిని వరంగల్ డిప్యూటి కమిషనర్ జి.అంజన్‌రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్‌ల సమక్షంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆదేశాల మేరకు మంగళవారం హన్మకొండ జిల్లా ఖాజీపేట మండలం అమ్మవారిపేట గ్రామ శివారులో ఉన్న కాకతీయ మెడిక్లిన్ సర్వీసెస్‌లో దాహనం చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ స్టేషన్ పరిధిలోని 32కేసులకు సంబందించిన 1149.8కేజిలు, గూడూరు స్టేషన్ పరిధిలోని 2కేసులకు చెందిన 60.7కేజిలు మొత్తంగా 1210.5 కిలోల ఎండు గంజాయిని దాహనం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ బిక్షపతి, ఎస్సైలు రవికుమార్, రాజేశ్వరి, ఎక్సైజ్ సిబ్బంది, కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.



# దాశరథిని విస్మరించిన అధికారులు,నాయకులు

## కృష్ణమాచార్య వర్ధంతిని నిర్వహించని వైనం

## వెలవెలబోయిన దాశరథి విగ్రహం



చిన్నగూడూరు,నవంబర్5, ప్రభాతవార్త

తెలంగాణలో జన్మించిన వైతాళికులలో మహాకవి దాశరథి అగ్రేసరులు.నిజాం నవాబు అలీఖాన్‌ను ఎదిరించి తెలంగాణ విముక్తికై కారాగార శిక్ష అనుభవించి లక్ష్యాన్ని సాధించిన స్వాతంత్రోద్యమ కవిసింహం దాశరథి. దాశరథి పూర్తి పేరు దాశరథి కృష్ణమాచార్యులు. 1925జూలై 22న ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరులో జన్మించారు.చిన్ననాడే మానవతా దృక్పథాన్ని సంగ్రహించిన దాశరథి. చిన్నగూడూరులో నాల్గవ తరగతి, ఖమ్మం ఉస్మానియా హైస్కూల్లో మెట్రిక్యులేషన్ పూర్తిచేశాడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977లో ఆస్థానకవిగా నియమించి సన్మానించింది. అనేక దేశాల్లో పర్యటించి దాశరథి తెలుగు భాషా సాహిత్య సంస్కృతులను గూర్చి ప్రసంగించాడు. 1983లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్థానకవి పదవిని రద్దు చేయడంతో దాశరథి కలతచెంది అనారోగ్యానికి గురై 1987నవంబర్ 5న శాశ్వతంగా కన్నుమూశారు. బ్రతికినంతకాలం అవిశ్రాంతంగా తిమిరంతో సమరం జరిపిన దాశరథి హఠాన్మరణం సాహిత్య లోకం, స్వాతంత్ర్య సమరయోధుల సంఘం కన్నీరుమున్నీరుగా విలపించి నివాళులు అర్పించింది.

-దాశరథి వర్ధంతిని విస్మరించిన అధికారులు, నాయకులు: తెలంగాణ ప్రాంతంలో ప్రముఖ కవి దాశరథి 37వ వర్ధంతి రోజున దాశరథి పురిటిగడ్డ అని చెప్పుకునే చిన్నగూడూరు మండలకేంద్రంలో దాశరథిని స్మరించుకున్న నాదుడే కరువైనాడని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా దాశరథి వర్ధంతి కార్యక్రమాలు చేపడుతున్నా ఏ ఒక్క అధికారి, రాజకీయ నాయకుడు, ప్రజాప్రతినిధులు కూడా నిలువెత్తు దాశరథి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

# తొర్రూరు వార్త

## ప్రజలకు ఇచ్చిన హామీ పథకాలను అమలుచేయాలి

గార్ల, నవంబర్5 (ప్రభాతవార్త):




రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ పథకాలు(ఆరుగ్యారంటీ)లు అమలుచేసి హామీలను నిలబెట్టుకోవాలని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐపార్టీ గిరిప్రసాద్ భవన్‌లో ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతు ప్రభుత్వం ఏర్పడ్డాక 100రోజులలో ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతామని వాగ్దానం చేసి అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపనా చేస్తుందన్నారు. గత 10యేండ్లకు పైపడి రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా, ప్రభుత్వం అందిస్తున్న రేషన్‌బియ్యంను పొందలేక మధ్య, పేదప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్నా, కొత్తపాత రేషన్‌కార్డులు మంజూరు చేసి ప్రభుత్వ పథకాలకు అర్హత కల్పించాలన్నారు. రైతురుణమాఫి, రైతు భరోసా ద్వారా ఎకరాకు 15వేలు మంజూరు చేసి ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని, కాలయాపనా చేయకుండా పేదవాడి సొంతింటికల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకతను పాటించి అర్హులను ఎంపిక చేసి ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని పెంచుకునే విధంగా పాలన సాగించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, నాయకులు రాగం రమేష్, కట్టెబోయిన భిక్షమయ్య, సోమనబోయిన శివ, కోటేశ్వరీ, సింగు రమేష్, ధరావత్ వీరన్న, భీముడు, సుధాకర్‌రెడ్డి, తదితరులున్నారు.

## ప్రతిభను గుర్తించేందుకే చెక్‌ముకి టెస్టు

ఇనుగుర్తి,నవంబర్ 5, ప్రభాతవార్త



విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను గుర్తించేందుకే జనవిజ్ఞాన వేధిక ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా చెకుముకి సైన్సు సంబురాల పేరుతో టాలెంట్ టెస్టులు నిర్వహించడం అభినందనీయమని స్థానిక ఎంఈఓ రూపారాణి అన్నారు.మంగళవారం స్థానిక జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో మండల జనవిజ్ఞాన వేధిక కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్సు సంబురాలు 2024కు సంబంధించిన గోడపత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలో 8,9,10వ తరగతి విద్యార్థులు నేడు మండల కేంద్రంలో నిర్వహించే పరీక్షల్లో పాల్గొని అత్యున్నత ప్రతిభ కనపర్చి జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జెవివి మండల ప్రధాన కార్యదర్శి పొన్నం కవిత,గౌరవ అధ్యక్షులు చెన్నాల కట్టయ్య,గంజి వీరేందర్‌రెడ్డి,చెకుముకి కన్వీనర్ వెనగందుల చంద్రమోహన్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## టాలెంట్‌టెస్టు గోడపత్రికావిష్కరణ

నర్సింహులపేట,నవంబర్ 5, ప్రభాతవార్త



జనవిజ్ఞాన వేధిక ఆధ్వర్యంలో చెక్‌ముకి టాలెంట్ టెస్ట్ సంబురాల గోడపత్రికను స్థానిక ఎంఈఓ రామ్మోహన్‌రావు చేతుల మీదుగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...టాలెంట్‌టెస్టులతో విద్యార్థుల్లో దాగిఉన్న నిగూఢమైన ప్రతిభను వెలికితీయొచ్చనేది టాలెంట్‌టెస్టుల ముఖ్యోద్దేశ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేధిక మండల అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి,జెవివి మండల ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ,చెక్‌ముకి కన్వీనర్ శశికుమార్, వెంకట్‌రెడ్డి, ఎల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రాజు,నరేందర్,ఉపాధ్యాయ బృందవ తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం

నర్సింహులపేట,నవంబర్ 5, ప్రభాతవార్త



రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇర్రి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల హామీల్లో బాగంగా రూ.2లక్షల రుణమాఫీతోపాటు ఆపైనా ఉన్న రుణాలను మాఫీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతోపాటు వరిధాన్యానికి భోనస్‌కు ఇవ్వడం పట్ల రైతులు ఆనందంగా ఉన్నారన్నారు.

## చేప పిల్లల పంపిణీ

నర్సింహులపేట,నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని పడమటిగూడెం గ్రామంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చేపపిల్లల పంపిణీలో బాగంగా గంగదేవి కుంట,ఊర చెరువుల్లో ముదిరాజ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చేపపిల్లలను వదిలారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ సభ్యులు యాకయ్య,గువ్వ వెంకన్న, సంతోష్, నాగరాజు, సారయ్య, వీరన్న,లింగన్న,అశోక్,నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైపాష, చిర్ర సతీష్,ప్రతాపరెడ్డి,సోమిరెడ్డి,నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

## 7న విద్యుత్ వినియోగదారుల సదస్సు

కురవి,నవంబర్5,(ప్రభాతవార్త):

మండలకేంద్రంలోని రైతువేదికలో ఈ నెల 7న విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు విద్యుత్‌శాఖ చైర్మన్ ఎన్.వి వేణుగోపాలచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజావాణిలో విద్యుత్ పునరుద్ధరణ, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, మీటర్లు మార్చడం నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, సర్వీసు రద్దు తదితర సమస్యలపై వ్రాతపూర్వకంగా పిర్యాదులు అందించవచ్చని తెలిపారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట రమేష్, చరణ్‌దాస్, నరేందర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగుల చవిత పండుగ

నర్సింహులపేట,నవంబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలు మంగళవారం భక్తి శ్రద్ధలతో నాగుల చవిత పండుగను పురస్కరించు చుకుని పుట్టలో పాలుపోసి ఘనంగా పండుగను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వర, ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ.....సర్పదోష నివారణకు ఈరోజు పూజలు చేయడం వలన దోష నివృత్తి అవుతుందని తెలిపారు.

## పింగలి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి

గార్ల, నవంబర్5 (ప్రభాతవార్త):

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతున్న పిఆర్‌టియు సంఘం తరుపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలిచిన పింగలి శ్రీపాల్‌రెడ్డికి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతను ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ కోరారు. టీచర్ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం సంఘం మండల అధ్యక్షులు చింతనిప్పు రమేష్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబాగాంధీ పాఠశాల, కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,లను ఆయన సందర్శించి ఓటు నమోదు ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సీ, ఉమ్మడి సర్వీస్‌రూల్, 317జీఓ బాధితులకు న్యాయం, కెజిబివి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మినిమం టైంస్కేల్, ఆశ్రమపాఠశాలలో సమస్యల పరిష్కారం, డిగ్రీ, ఇంటర్ కళాశాలలోని సమస్యల పరిష్కారంలో పిఆర్టియు నిరంతర పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. గత పిఆర్సీలో 30శాతం ఫిట్మెంట్ పిఆర్‌టియు కృషి వలనే సాధ్యమైందని, ఆఘనత పిఆర్టియుకే దక్కుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పింగలి శ్రీపాల్‌రెడ్డికి అత్యధికంగా మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలుపుకు కృషి చేస్తారని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు చింతనిప్పు రమేష్, జిల్లా బాధ్యులు సాగర్లమూడి శ్రీధర్, సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.



## నెలల తరబడిగా వేతనాలందని కార్మికులు

కేసముద్రం, నవంబర్ 5, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రానైట్ క్వారీలు, కంకర క్రషర్ మిల్లుల్లో పని చేస్తున్న కార్మికులకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఎఐసిటియు రాష్ట్రకమిటీ సభ్యుడు మర్రిపెల్లి మొగిలి, జాటోతు బిచ్చాలు ఆరోపించారు. ఈమేరకు మంగళవారం మహబూబాబాద్‌లోని సహాయ లేబర్ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసారు. అనంతరం వారు కేసముద్రంలో మాట్లాడుతూ జిల్లాలోని క్వారీలు, క్రషర్లలో పని చేస్తున్న కార్మికుల స్థితిగతులు తెలుసుకునేందుకు ఈనెల 3, 4 తేదీల్లో తమ సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. మూడు నుండి ఆరు మాసాలుగా కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు తమ దృష్టికొచ్చిందన్నారు. పనులు చేయకుండా వెళ్లిపోతే వేతన బకాయిలు రావన్న భయంతో నెలల తరబడి వేతనాలు రాకున్నా పనులు చేయాల్సి వస్తున్నదన్నారు. కార్మిక చట్టాలను కూడా అమలు చేయడం లేదన్నారు. కార్మికులకు నియామక పత్రాలు ఇవ్వలేదని, రావాల్సిన ప్రయోజనాలు అందకుండా యాజమాన్యాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. ఇఎస్ఐ, బీమా, పిఎఫ్ అమలు చేయడం లేదన్నారు. సెలవురోజుల్లోనూ పనులు చేయిస్తూ శ్రమదోపిడి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి క్వారీల్లో, క్రషర్లలో పని చేస్తున్న కార్మికుల బకాయి వేతనాలు వెంటనే ఇప్పించాలని, ప్రతి నెల క్రమం తప్పకుండా ఇచ్చే విధంగా, కార్మిక చట్టాలను పకడ్బంధీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.






## శివాలయంలో నాగుల చవితి సందడి

గూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త



గూడూరులోని సనాతన శివాలయంలో ఒకవైపు కార్తీక మాసోత్సవ వేడుకలు జరుగుతుండగానే మంగళవారం నాగుల చవితి పర్వదిన వేడుకల సందడి కూడా చోటు చేసుకుంది. నాగుల చవితి సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు మంగళవారం ఉదయం నుండే శివాలయానికి చేరుకొని నాగదేవతకు పూజలు నిర్వహించారు. ఆలయం ముందుభాగంలో సహజసిద్ధంగా ఏర్పడిన పుట్టలో పాలు పోసి, పసుపు కుంకుమలు చల్లి నాగదేవతకు మొక్కుకున్నారు. ఆలయ ప్రాంగణంలో వెనుకవైపు ఉన్న నాగదేవతల విగ్రహాల వద్ద కూడా భక్తులు పసుకు కుంకుమలు సమర్పించి పూజలు నిర్వహించారు. కార్తీకమాస పూజల్లో భాగంగా మంగళవారం వేకువజామున్నే శివపార్వతుల విగ్రహాలను పూలతో అలంకరించి శివలింగం వద్ద అభిషేకాలు నిర్వహించారు. పంచనాద హారతి పట్టారు. రాత్రి వేళలో యదావిధిగా ఆలయ ధ్వజస్థంభంపై ఆకాశ దీపాన్ని ఆవిష్కరించారు.

## లైసెన్సులేని కొనుగోలుదారులపై చర్యలు తీసుకోవాలి

గంగారం, నవంబర్ 5, ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతంలోని గంగారం మండలంలో ఎలాంటి లైసెన్సులు లేకుండా రైతాంగం పండించిన వరి, మక్కజొన్న, ప్రత్తి పంటలను కొనుగోలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్‌లైన్ సంయుక్త మండల కార్యదర్శి పూనెం ప్రభాకర్ డిమాండ్ చేసారు. కొందరు వ్యాపారస్తులు ఈ ప్రాంతంలోని అమాయక ఆదివాసీ, గిరిజన ప్రజలను రకరకాల రూపాలలో మోసం చేస్తూ వారు పండించిన పంటలను కొనగోలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు లైసెన్సు లేనివ్యాపారస్తులపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అనేక గ్రామాలలో ముందస్తు పెట్టుబడులకు సహాయం పేరుతో ఇష్టానుసారంగా అధిక వడ్డీ వేస్తూ రైతుకు నష్టం జరిగే విధంగా చేస్తున్నారని ఆరోపించారు. విత్తనాల సమయంలో ఆకర్షణీయమైన పేపర్లతో రకరకాల బోగస్ కంపెనీల విత్తనాలను రైతాంగానికి అంటగడుతున్నారన్నారు. అనవసర ఖర్చు బాగా పెరిగేటట్లుగా చేసి అధిక వడ్డీలు వసూలు చేస్తూ రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. గ్రామగ్రామాన పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న లైసెన్సులు లేని వ్యాపారులు రైతాంగాన్ని పెద్దెత్తున నష్టపరుస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం సరైందికాదన్నారు. అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి మక్కజొన్న క్షేత్రాలను పరిశీలించాలని, రైతులు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. మార్కెట్ ఉప కేంద్రాలను ప్రారంభించాలన్నారు. ఏజెన్సీ రైతులకు నష్టం జరిగే విధంగా వ్యవహరిస్తే ఉద్యమాలు తప్పవన్నారు.

## కుటుంబ సర్వేకు కాంగ్రెస్ శ్రేణులు సహకరించాలి

గంగారం, నవంబర్ 5, ప్రభాతవార్త

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో మం డల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కోరారు. ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలను ఆదుకునే లక్ష్యంతో సామాజిక, ఆర్థిక, కుల గణను ప్రభుత్వం చేపడుతున్నదన్నారు. ఈనెల 6 నుండి జరగనున్న కుల గణన కార్యక్రమంలో మండల ంలోని మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజన, మహిళా కమిటీలవారు ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు.



## రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు ఎంపిక

కేసముద్రం, నవంబర్ 5, ప్రభాతవార్త



కేసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బానోతు విష్ణు, బానోతు చరణ్, బాదావత్ సాయిమణిలు రాష్ట్ర స్థాయి హాకీ క్రీడలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల పిడి కొమ్ము రాజేందర్ తెలిపారు. అండర్-17 విభాగంలో ఈనెల 6 నుండి మూడు రోజుల పాటు సంగారెడ్డి జిల్లా అంబేడ్కర్ స్టేడియంలో ఈ రాష్ట్రస్థాయి హాకీ క్రీడలు జరగనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం రాజుతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఎంసిపిఐయు సెమినార్ పోస్టర్ల ఆవిష్కరణ

గూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త



ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న జాతీయ సెమినార్ వాల్‌పోస్టర్లను ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ మంగళవారం గూడూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాలన కొనసాగిస్తున్న తీరు భారత రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసే విధంగా ఉందని ఆరోపించారు. మనువాద ఫాసిస్టు పాలనకు పునాదులు వేస్తున్నదన్నారు. తీవ్రవాదం అణచివేత పేరుతో అర్బన్ నక్సలైట్లు అనే ముద్ర వేసి కవులు, కళాకారులు, మేధావులు, రచయితలను అరెస్టు చేసి జైళ్లకు పంపుతున్నారని, ప్రశ్నించే శక్తులకై ఉక్కుపాదం మోపుతున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో ఈనెల 7న ఎంసిపిఐయు ఆధ్వర్యంలో 'ప్రస్తుత రాజకీయ పరిస్థితులు-మతోన్మాద ఫాసిస్టు కార్పోరేట్ శక్తుల ప్రమాదం-వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం' అనే అంశంపై జాతీయ సెమినార్ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ సెమినార్‌కు పెద్దెత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బందెల వీరస్వామి, ఈసం రామయ్య, గుండగాని సత్తయ్య, కటకం బుచ్చిరామయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

## వివేకవర్ధినిలో దాశరథి వర్ధంతి

కేసముద్రం, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో మంగళవారం దాశరధి రంగాచార్యుల వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాశరధి చిత్రపటానికి స్కూల్ ప్రిన్సిపాల్ చిర్ర యాకాంతంగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గొంతును తన సాహిత్యం ద్వారా వినిపించిన మహాకవి దాశరథి అన్నారు. అలాంటి వ్యక్తి మహబూబాబాద్ జిల్లాకు చెందినవాడు కావడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పురుగులమందు తాగి ఆత్మహత్య

కేసముద్రం, నవంబర్ 5, ప్రభాతవార్త



కేసముద్రంలోని చైతన్యనగర్ కాలనీకి చెందిన కొమ్ము ముత్తమ్మ పురుగులమందు తాగి ఆత్మహత్య కు పాల్పడినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్న ముత్తమ్మ ఆ బాధను తట్టుకోలేక ఇంట్లో పురుగుల మందు తాగగా చికిత్సకై మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తర లించారని, అక్కడ ఆమె చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందిందని ఎస్ఐ తెలిపారు. ఆమె కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## 7న చెకుముకి టాలెంట్ టెస్టులు

గూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త



ఈనెల 7న జన విజ్ఞానవేదిక వారి ఆధ్వర్యంలో పాఠశాలల్లో చెకుముకి సైన్స్ సంబురాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మీఓ రవికువార్ తెలిపారు. ఈమేరకు గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చెకుముకి సంబరాలకు చెందిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 7న పాఠశాల స్థాయిలో, 21న మండల స్థాయి, 28న జిల్లా స్థాయిల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చెకుముకి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి హెచ్ఎం సదాశివ, చెకుముకి నిర్వాహకులు అనిల్‌కుమార్, శ్రీనివాస్, సునీత, శ్రీధర్, శరత్‌బాబు, వెంకటేశ్వర్లు, యాకలక్ష్మి, సులోచన, సంధ్యారాణి, ప్రమీల పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే నిర్వహణకు ఇండ్ల జాబితా తయారు చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి*

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు 6, 7 తేదీల్లో ఇండ్ల జాభితా (హౌస్ లిస్టింగ్) తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం నుండి హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, సూపర్ వైజర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6, 7 తేదీల్లో గ్రామ, మున్సిపాలిటీలో ఇంటింటి జాభితా ప్రారంభం చేయాలని తెలిపారు. రెండు రోజుల్లో ఇంటింటి జాభితా గణనలో ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని, సర్వే పూర్తి అయిన తదుపరి మార్కర్ పెన్ తో తేదీ వేయాలని సూచించారు. 8వ తేదీ నుండి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం కావాలని తెలిపారు. ఈ ప్రక్రియ 15రోజుల్లో పూర్తి చేయుటకు పభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 12 మండలాలు, భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో కలిపి 1,31,030 ఇండ్లు సర్వే నిర్వహణకు 993 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్వే నిర్వహణకు గ్రామీణ ప్రాంతాల్లో 842 మంది, పట్టణ ప్రాంతంలో 92 మందితో కలిపి మొత్తం 934 మంది ఎన్యూమరేటర్లును నియమించామని, రిజర్వ్ లో 109 మందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పర్యవేక్షణకు గ్రామీణ ప్రాంతాలకు 92 మంది, పట్టణ ప్రాంతానికి 9 మంది, రిజర్వ్డ్ లో 22 మంది మొత్తం 123 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లగా పీఎస్ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విఓఎస్ లను నియమించినట్లు తెలిపారు. సర్వే పూర్తయిన ప్రతీ ఇంటికి అంటించిన స్టిక్కర్ లో చెరిగిపోకుండా మార్కర్ పెన్ తో తేదీలు వేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహణకు జిల్లాలో ఇండ్లను గుర్తించి సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. 6వ తేదీ నుంచి ఎన్యూమరేటర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి ఇంటింటి జాభితా సర్వే చేయనున్నట్లు తెలిపారు. గణనకు 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ గా తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఒక్కొక్కరు రోజుకు కనీసం పది ఇళ్ల చొప్పున పదిహేను రోజుల్లో 150 ఇళ్ల సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు పేర్కొన్నారు. ఈబీలను పరిగణనలోకి తీసుకున్నామని, అయితే, జనాభా పెరిగినందున ఎన్యూమరేషన్ బ్లాక్ లో 150 కు మించి ఇళ్లు ఉంటే 150 ఇళ్లకు ఒకరు, పైబడిన ఇళ్లకు అదనంగా ఒక ఎన్యూమరేటర్ ను నియమించినట్లు తెలిపారు. సర్వేపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు..



రోజుకు పది ఇళ్ల చొప్పున 15 రోజుల్లో ఎన్యూమరేషన్ పూర్తిచేయాలని లక్ష్యాన్ని నిర్దేశించామని, ఎన్యూమరేటర్లకు స్టేషనరీతో కూడిన కిట్ ఇస్తున్నామని తెలిపారు. సర్వేకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను నియమించామని అట్టి ఉపాధ్యాయులు ఒక పూట పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనం అనంతరం సర్వేలో పాల్గొనాలని సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లాలోని అన్ని ఇళ్లను సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఏ రోజుకారోజు వివరాలను ఆన్లైన్ చేయడానికి డేటా ఎంట్రీ సిబ్బందిని నియమించాలని అన్నారు. సర్వే చేసే ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే విస్తృత సమాచారం ఇచ్చి ప్రజలు సర్వేకు అవసరమైన అన్ని పత్రాలు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పించాలని తద్వారా నిర్దేశిత సమయంలో సర్వే పూర్తవుతుందని తెలిపారు. కాటారంనకు సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లికి ఆర్డిఓ మంగిలాల్ నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. జిల్లా నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను నియమించినట్లు తెలిపారు. ఇంటింటి జాభితా సేకరణ, సర్వే ప్రక్రియ నిర్వహణను డివిజన్ నోడల్ అధికారు లు, మండల ప్రత్యేక అధికారులు, సూపర్ వైజర్లు, కోర్ టీమ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబూరావు, డిపిఓ నారాయణ రావు, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# 2050-విజన్‌తో వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం

**-యుద్ధప్రాతిపదికన వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులు**

**-వరంగల్ అభివృద్ధిపై విస్తృత స్థాయి సమావేశం**

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

*ప్రభాతవార్త-సుబేదారి:*

గొప్ప చారిత్రిక నేపథ్యం ఉన్న వరంగల్ నగర అభివృద్ధికి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 2050 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ తుది దశకు చేరుకుంది త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేస్తారని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలు, వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్‌పిహెచ్ ఆర్‌డిలో వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఆయా జిల్లాల ప్రతినిధులు అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మాస్టర్ ప్లాన్ వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, భద్రకాళి టెంపుల్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మెగా టెక్స్‌టైల్ పార్క్, మామూనురు ఎయిర్‌పోర్టు, ఎకో టూరిజం తదితర అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి దీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తీసుకువచ్చిందని అన్నారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలని అధికారులకు ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌కు అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 41 కిలోమీటర్ల పరిధి ఉన్న వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశల్లో చేపట్టాలని మొదటి దశలో 20కిలోమీటర్లు, రెండవ దశలో 11కిలోమీటర్లు, మూడవ దశలో 9కిలోమీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలో మర్కెడా ఎయిర్‌పోర్టు లేదని వరంగల్ జిల్లాలో ఎయిర్ పోర్ట్ రాబోతోందని వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్టు పనులను ప్రారంభించి ఏడాదిలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాడానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 382 ఎకరాల పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువులో పేరుపోయిన పూడికను తీయాలని, ఇందుకు సంబంధించిన పనులను రేపటినుండే మొదలు పెట్టాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా చెరువును ఖాళీ చేయాలని అధికారులకు సూచించారు. ఈ చెరువు 40శాతం గుర్రపుడెక్కతో నిండిపోయిందన్నారు. మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పనిసరిగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వీలైనంత త్వరగగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య, శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుదారాణి, సిఎం ప్రత్యేక కార్యదర్శి బి అజిత్ రెడ్డి, ఎంఎయూడి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిశోర్, రోడ్లు, భవనాల కార్యదర్శి హరిచందన, హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్లర్లు సత్యశారద, పి ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మరిపెడ,నవంబర్5,ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని అలా చేస్తే నిర్వహకులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని చిల్లంచర్ల, రాంపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌళిక వసతులైన త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యంపై రైతులకు అవగాహన కల్పించి కొనుగోలు చేపట్టాలన్నారు. వ్యవసాయ అధికారులు రైతుల ధాన్యానికి మ్యాచ్చర్ వచ్చేవిధంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 226ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ మధుసూదన్‌రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎస్‌ఓ ప్రేమ్‌కుమార్, తహశీల్దారు సైదులు, ఏపిఎం రాములు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులు పాల్గొన్నారు.

# నేటి నుండే సమగ్ర కులగణన సర్వే

**-జిల్లాలో 2,45,953కుటుంబాలకు సర్వే**

*మహబూబాబాద్,నవంబర్5,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సమగ్ర కులగణన నేటి నుండి ప్రారంభం కానుంది. మహబూబాబాద్ జిల్లాలో 1884మంది అధికారులు మొత్తం 2,45,953కుటుంబాలను సర్వే చేసి కులగణన చేయనున్నారు. ఈ కులగణనలో కుటుంబ సభ్యుల వివరాలతో పాటు సామాజిక, ఆర్థిక, సాంఘిక వివరాలను సేకరించనున్నారు. ఇందులో 186మంది సూపర్‌వైజర్లు, 159ఎన్యూమినేటర్స్ విధులు నిర్వహించనున్నారు. ఈ కులగణనలో కటుంబ యజమాని పేరు, ఇంటిపేరు, వార్డు పేరు, గ్రామం పేరు, కుటుంబ సభ్యుల పేర్లు, వారితో బంధుత్వం, ఆర్థిక వివరాలు నమోదు చేయనున్నారు. కులగణనలో ప్రజలందరు తమయొక్క వాస్తవిక వివరాలను మాత్రమే సదరు అధికారికి తెలియాలి. తద్వారా అన్ని రంగాల ప్రజలకు సమన్యాయం జరుగనుంది.

# నల్లనరసింహులు విగ్రహానికి నివాళులర్పించిన మాజీమంత్రి

*పాలకుర్తి, నవంబరు 5 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండల కేంద్రంలో నల్లనరసింహులు విగ్రహావిష్కరణ సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నల్లనరసింహులు విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్లనరసింహులు జాతీయస్థాయిలో పేరు సంపాదించారని, వారిని స్ఫూర్తిదాయకంగా తీసుకొని మనం ముందుకు సాగాలన్నారు. నిజాం ప్రభుత్వాన్ని కూలదోయడం కోసం సాగిన తెలంగాన సాయుధ పోరాటానికి జీవితం మొత్తం ప్రజల కొరకు అంకితం చేసిన నిఖార్సయిన కమ్యునిస్టు, సుదీర్ఘకాలం జైలు జీవితం గడిపిన వ్యక్తి వారి ధైర్యం జనగామ తాలూకా ప్రజలకు స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్లనాగిరెడ్డి, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షులు చింతకింది అరుణ, అధ్యక్షులు మాచర్ల సారయ్య, ప్రధాన కార్యదర్శి దేవసాని కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.